ప్రజాశక్తి
మంగళవారం 4 నవంబర్ 2025 8 పేజీలు
ప్రకాశం బాపట్ల







బాధితులను పరామర్శిస్తున్న కెవిపిఎస్ నాయకులు

మృత్యు దారి



- కారు, లారీ ఢీకొని.. నలుగురు దుర్మరణం
- ఇద్దరికి తీవ్ర గాయాలు
- సంగీత్‌కు వెళ్లి వస్తుండగా ఘటన



మృతిచెందిన బలరామరాజు, బేతాళం లక్ష్మీ, గాదిరాజు పుష్పావతి, ముదునురి శ్రీనివాసరాజు

ప్రజాశక్తి-కర్లపాలెం

కర్లపాలెం మండలం, సత్యవతిపేట సమీపంలో రోడ్డు మరోసారి రక్తసిక్తమైంది. కారు, లారీ ఢీకొనడంతో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ఘటన ఆదివారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కర్లపాలెంకు చెందిన బేతాళం బలరామరాజు (65), బేతాళం లక్ష్మీ (60), గాదిరాజు పుష్పావతి (60), ముదునురి శ్రీనివాసరాజు (54), గాదిరాజు వైష్ణవి, గాదిరాజు జయంత్ వర్మ బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మకు బంధువులు. ఈ నెల 8న ఎమ్మెల్యే కొడుకు వివాహం విజయవాడలో జరగనుంది. దీనిలో భాగంగా యాగంటిలో జరిగిన రిసార్ట్‌లో ముఖ్యమైన బంధువులతో సంగీత్ కార్యక్రమం నిర్వహించారు. బలరామరాజు ఎమ్మెల్యేకు చాలా దగ్గరి బంధువు. బలరామరాజుతో పాటు బంధువులు యాగంటిలో జరిగిన సంగీత్ కార్యక్రమానికి ఆదివారం రాత్రి హాజరై తిరిగి కర్లపాలెం వెళుతుండగా సత్యవతిపేట సమీపంలో ఎదురుగా వస్తున్న లారీని కారు ఢీకొట్టింది. దీంతో కారులో ఉన్న ప్రమాదం జరిగిందన్నారు. కారులో ప్రయాణిస్తున్న బలరామరాజు, బేతాళం లక్ష్మీ, గాదిరాజు పుష్పావతి, ముదునురి శ్రీనివాసరాజు అక్కడికక్కడే మృతిచెందారు. గాదిరాజు వైష్ణవి, గాదిరాజు జయంత్‌వర్మకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఒకరిని చీరాల, మరొకరిని గుంటూరు ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. కర్లపాలెం ఎస్ఐ రవీంద్ర కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను బాపట్ల ▶ 3లో

మాపైనే కేసులు పెడతారా.?

బండ్లమూడిలో దళితులపై పెత్తందారుల దాడి



పోలీసుల సమక్షంలోనే దళితులపై దాడి చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-చీమకుర్తి, ఒంగోలు సిటీ

'మాపైనే కేసులు పెడతారా.. మా ఇళ్ల వద్దకు పోలీసులను తీసుకొస్తారా.?..' అంటూ మండలంలోని బండ్లమూడి దళితులపై అదే గ్రామానికి చెందిన పెత్తందారులు దాడి చేసి.. గాయపరిచారు. అందిన వివరాల ప్రకారం.. ఆదివారం నాడు దళిత కాలనీకి చెందిన దళితుల భూములలో సరుగుడు మొక్కలను ▶ 3లో

ఎన్ని అర్జీలిచ్చినా..!

- భూసమస్య పరిష్కారం కాక వ్యక్తి ఆత్మహత్యాయత్నం
- కలెక్టరేట్ వద్ద ఘటన



కలెక్టరేట్ వద్ద పురుగుమందు తాగిన మార్పు బెన్ని

ప్రజాశక్తి-బాపట్ల

భూ వివాదానికి సంబంధించి ఎన్ని అర్జీలు ఇచ్చినా సమస్య పరిష్కారం కావడం లేదని ఓ వ్యక్తి బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పురుగుమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన సోమవారం తీవ్ర కలకలం రేపింది. వెంటనే అతడిని అంబులెన్స్‌లో బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. అక్కడ వైద్య సేవలు అందించిన తర్వాత.. బెన్నీ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

బాధితుడు మార్పు బెన్ను తెలిపిన వివరాల ప్రకారం.. 1981లో షెడ్యూల్డ్ కులాలకు చెందిన 22 కుటుంబాలకు సర్వేనెంబర్ 1158లో ప్రభుత్వం మంజూరు చేసిన 56 ఎకరాల భూమిని తామే సాగు చేసుకుంటున్నామని తెలిపారు. ఏడేళ్ల క్రితం ఆ భూమిని మన్నె సునీల్ చౌదరికి లీజుకు ఇచ్చారు. లీజు సక్రమంగా చెల్లించకపోగా ఆ భూమిలో చేపల చెరువులు వేసి.. అతను భార్య మన్నే రాధిక పేరుతో సర్వే నెంబర్ 1159తో తప్పుడు డాక్యుమెంట్ సష్టించి చేపల చెరువులకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేయించుకున్నారు. తమ సర్వే నెంబర్ 1158 భూమికి సంబంధించి.. చెరువులను సాగు చేసుకుంటున్నాడు. తమ భూమిని తమకు అప్పగించాలని గత నెల 13న గ్రీవెన్స్ సెల్ లో ఫిర్యాదు చేశామన్నారు. ఆ ఫిర్యాదు విద్యుత్ శాఖ ఏడీ ▶ 3లో

ఊరించి..వదిలేశారా.?

- జిల్లా డెయిరీ సంగతేంటి.?
- పునరుద్ధరించే చర్యలపై మీమాంస
- రూ.75 కోట్లు నిధులివ్వాలని గత కలెక్టర్ నివేదిక



డెయిరీ కార్యాలయం (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జిల్లా డెయిరీని పునరుద్ధరిస్తామని యువ నేతగా పాదయాత్ర చేపట్టిన నారా లోకేష్ జిల్లాలో ఎన్నికలకు ముందు ప్రకటించారు. అధికారంలోకి రాగానే పాడిరైతులకు మేలు చేస్తామన్నారు. పొన్నలూరు ప్రాంతంలో పాడి రైతులతో భేటీ సందర్భంగా జిల్లా డెయిరీని తెరిపిస్తామని స్పష్టంగా చెప్పారు. దీనిపై ఇటీవల మంత్రి డోలావీరాంజనేయ స్వామి కూడా కదిలించారు. ఎలా పునరుద్ధరించాలనే దానిపై సంబంధిత అధికారులతో ఆరా తీశారు. ఆ తర్వాత దానిపై చర్చ లేదు. ఎటువంటి ప్రతిపాదనలు లేవు. ఊరించి వదిలేశారా? లేక ఏమీ చేయడం లేదనే భావన వస్తుందని మొక్కుబడిగా ఆలోచించారా? అనేది చూడాలి. అయితే చర్చలోకి కొన్ని ప్రతిపాదనలు వచ్చాయి. పిపిపి పద్ధతిలో నడిపించాలా? లేక పూర్తిగా సహకార రంగంలోనే నడిపించాలా? అనే దానిపై తర్జనభర్జన సాగింది. అయితే పాడి రైతులు, ఉద్యోగులు మాత్రం జిల్లా డెయిరీని ఎప్పటిలాగే ప్రభుత్వమే నడపించాలని సూచిస్తున్నారు. ఎన్‌డిడిబి అప్పగించాలనే ప్రతిపాదన కూడా బలంగా ఉంది. అన్ని మార్గాల కన్నా ఈ మార్గమే మంచిదనే అభిప్రాయం అందరిలోనూ వ్యక్తమవుతోంది. ఎందుకంటే పాలపొడి ఫ్యాక్టరీకి అప్పట్లో ఎన్‌డిడిబి నుంచి రూ.18 కోట్లు రుణం ఇచ్చారు. తర్వాత పాలపొడి ఫ్యాక్టరీని నడిపించారు. వారి అప్పులు జమ చేసుకున్నాక డెయిరీని లాభాల్లోకి తెచ్చారు. తిరిగి అప్పగించారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ చేతిలోనే డెయిరీ పాలకవర్గం ఉంది. నిర్వహణ లోపాలు, ప్రైవేటు డెయిరీల విస్తరణతో జిల్లా డెయిరీకి పాలు తగ్గాయి. ఖర్చుల కన్నా వచ్చే ఆదాయం తక్కువగా ఉంది. రానురానూ నష్టాల్లోకి చేరింది. గ్రామాల్లో ఉన్న 400 పాలకేంద్రాలు మూతపడ్డాయి. 1995 ప్రాంతంలో రోజుకు 1.50 లక్షల లీటర్ల పాలు డెయిరీకి వచ్చేవి. అవి రానురానూ తగ్గిపోయాయి. చివరికి పది వేల లీటర్లకు చేరాయి. మరింత నష్టాల్లో పడింది. పాలపొడి ఫ్యాక్టరీని ఎన్‌డిడిబి రూ.22 కోట్ల బకాయిలు జమచేసుకుని కూడా లాభాల్లో ఉండగా 2012లో తిరిగి అప్పగించారు. నిర్వహణ లోపాలు, పర్యవేక్షణ లేకపోవడంతో డెయిరీ రూ.100 కోట్ల నష్టాల్లోకి చేరింది. 2021 జూన్‌లో డెయిరీ మూతపడింది. ఉద్యోగులను ఇంటికి పంపారు. ఆనాడు ఒక రోజు రైతులు పాలడబ్బులను విరాళంగా ఇవ్వగా 100 ఎకరాల భూములను ▶ 3లో

నేడు ఏఎంఆర్‌తో చర్చలు

- రాష్ట్ర మంత్రులు, ఫ్యాక్టరీ యజమానులతో ప్రత్యేక సమావేశం
- ఎదురుచూస్తున్న గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు

ప్రజాశక్తి-చీమకుర్తి

గ్రానైట్ రాయల్టీ వసూలులో ఏఎంఆర్ సంస్థతో ఫ్యాక్టరీ యజమానుల మధ్య ఏర్పడిన ప్రతిస్తంభనపై మంగళవారం రాష్ట్ర మంత్రులు, మైనింగ్ అధికారులు, ఫ్యాక్టరీ యజమానుల సంఘాల నాయకులతో చర్చలు జరగనున్నాయి. ఏఎంఆర్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సీనరీ కంటే అదనంగా ఒక్క రూపాయి కూడా కట్టలేమని, సంక్షోభంలో ఫ్యాక్టరీలు నడుస్తున్నాయని ఫ్యాక్టరీ యజమానులు గత ఐదు సార్లు జరిగిన చర్చలలో తేల్చిచెప్పారు. గ్రానైట్ పరిశ్రమపై ఏఎంఆర్ సంస్థ వచ్చాక ఏర్పడ్డ నష్టాన్ని గుర్తించిన రాష్ట్ర మంత్రులు ఫ్యాక్టరీ యజమానులతో ఏఎంఆర్ సంస్థ ప్రతినిధులతో జరిపిన చర్చలు విఫలమయ్యాయి. ఈ నేపథ్యంలో మైనింగ్ అధికారులతో కూడా కలిసి సమిష్టిగా ఒక నిర్ణయం తీసుకోవాలని ఇటీవల మంత్రులు గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు బిఎన్.విజయ్‌కుమార్, ఏలూరి సాంబశివరావు సమక్షంలో నిర్ణయించారు. ఈనెల నాలుగో తేదీన సమావేశమై ఏఎంఆర్‌తో ఏర్పడిన ప్రతిష్టంబను తొలగించాలని, సమస్యలు పరిష్కరించే విధంగా చర్చలు నిర్వహించి.. ఓ నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు బిఎన్.విజయ్ కుమార్, కందుల నారాయణరెడ్డి, మైనింగ్ మైనింగ్ డీఎంజీ చంద్రశేఖర్, డిడి రాజశేఖర్ల సమక్షంలో చర్చలు జరగనున్నాయి. ఈ చర్చలలో చీమకుర్తి ప్రాంత గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానుల సంఘాల నాయకులు, మార్టూరు ప్రాంత గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానుల సంఘాల నాయకులు పాల్గొననున్నారు. మంగళవారం జరిగే చర్చలలో చర్చించాల్సిన ▶ 3లో

శ్రీహరికోటలో 'ఓబులక్కపల్లి' విద్యార్థులు

ప్రజాశక్తి-పెద్దారవీడు

శ్రీహరికోటలో తాజాగా ఎల్‌విఎం-3 ప్రయోగం సక్సెస్ అయ్యింది. ఈ బాహుబలి రాకెట్ ప్రయోగాన్ని పెద్దారవీడు మండలంలోని ఓబులక్కపల్లిలోని జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు వీక్షించారు. అందుకు తగిన ఏర్పాట్లను ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఏర్పాటు చేశారు. రాకెట్‌ను నింగిలోకి పంపుతున్న దృశ్యాలను విద్యార్థులు దగ్గరగా వీక్షించారు. విద్యార్థుల వీక్షణకు ఎంఇఒ-2 ఎస్‌విసిహెచ్ సుబ్రమణ్యం అనుమతులు తీసుకురావడంతో దగ్గరగా వీక్షించే అవకాశం విద్యార్థులకు దక్కింది. మార్కాపురం డిప్యూటీ డిఇఓ ఎం శ్రీనివాసరెడ్డి సహకారం అందించారు. ఇలాంటి సందర్శనలతో విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానం పెరుగుతుందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మూకర కోటేశ్వరరావు అభిప్రాయపడ్డారు. ఈ సందర్శనలో ఉపాధ్యాయులు గజ్జల శ్రీనివాసులు, గుంటూరు సంజీవరావు తదితరులు కీలకంగా వ్యవహరించారు.



సందర్శనలో విద్యార్థినీ విద్యార్థులు

మహారాజశ్రీ గౌరవనీయులైన ఫ్యామిలీ కోర్టు మరియు ఎనిమిదవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

IA No : 1457/2025
IN
OS No : 28/2023

Between
మారెడ్డి ఆంజనేయ రెడ్డి @ ఆంజనేయులు రెడ్డి
S/o అనంతారెడ్డి R/o డోర్ నెంబర్ :1-3-57/10B
గుజ్జనగుండ్ల గుంటూరు .... పిటిషనర్
మరియు
చోడా లత W/o లేట్ వెంకట కొండారెడ్డి మరియు ఇతరులు ....రెస్పాండెంట్స్

To
R8) చెన్నా సాయి ముకేష్
S/o లేటు చెన్నా చెంగల రావ్
R/o అద్దంకి బజార్, కనిగిరి, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటిసు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు కనుక మీకు నోటీసు జారీ నిమిత్తం కోర్టువారు తేది:12-11-2025 న వాయిదావేసియున్నారు, మీరు స్వయంగా గాని లేదా మీ లాయరు గారి ద్వారా గాని ఉదయం గం:10.30 నిమిషాలకు పైకోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు లేనియెడల మీపరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 12-11-2025

ఒంగోలు ఇట్లు
తేది:03-11-2025 M.V.V.S వేణు గోపాల్
P.V.R రాఘవరావు
న్యాయవాదులు
ఒంగోలు, ప్రకాశం జిల్లా

నోటీసు

మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో..

I. A NO.990 of 2025
O.S.NO.155 of 2024

బిట్వీన్ :-
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
రి.బై.యిట్స్ బ్రాంచి మేనేజరు S.B.M.C బ్రాంచి
ఒంగోలు ...... పిటిషనరు/వాది
V/s
కొత్తకోట వాసుబాబు,వగైరా
...రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

To,
R1), కొత్తకోట వాసుబాబు S/o గోపాలరావు,
పోలీసు కానిస్టేబులు, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్,
I.D NO. 2586194,
R2), కొచ్చర్ల మాధురి
W/o కొత్తకోట వాసుబాబు,
D/o కొచ్చర్ల మోహనరావ్, ఇద్దరు R/o Door No. 1-1, బోయినవారిపాలెం,H/o ఈపురుపాలెం,
చీరాల మండలం.

పైనంబరు ఫైనల్ డిక్రీ పిటిషనులో రెస్పాండెంట్స్ అయిన మీకు నోటీసులు జారీ నిమిత్తం ది. 26-11-2025వ తేదీకి వాయిదా వేసినారు. సదరు విషయమై మీకు ఏవిధమైన అక్షేపణలుండే ఎడల సదరు వాయిదా రోజు ఉదయం10-30 నిమిషము లకు పైకోర్టువారి ఎదుట మీరు స్వయముగా గాని న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని ఎడల మీపరోక్షమున విచారించి తీర్మానింప బడునని తెలియ పరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు,
పుల్లెల హరిబాబు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
అడ్వకేట్
కొత్తపేట, చీరాల - 523157
Cell :9948320308

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.P.No. 81 / 2021
O.S.No. 203 / 2011

చొప్పరపు వెంకట క్రిష్ణ సుబ్రమణేశ్వర రావు -డి.హెచ్.ఆర్
-Vs-
షేక్.అబ్దుల్ రహమాన్
మరియు వగైరాలు - జె.డి.ఆర్స్

To,
JDR-2. **షేక్. నాయబ్‌రసూల్,** S/o **అబ్దుల్ రహమాన్,**
R/o డోర్ నెం. 8/200, గుణుపూటివారివీధి,
కనిగిరి పట్టణం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

అయ్యా,
పై నెంబరు ఇ.పి.లో డి.హెచ్.ఆర్ నీ మీద ఇ.పి. దాఖలు చేసియుండుట వలన నీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు నోటీసు పంపించిననూ జారీ కానందువలన పై కోర్టు వారు నీకు నోటీసును ఈ ప్రకటన ద్వారా తెలియజేయమని పై నెంబరు ఇ.పి.ని **తే07-11-2025దిన** వాయిదా వేయబడి ఉన్నది. పై తేదిన **ఉదయం గం॥ 10.30 నిమిషములకు** పై కోర్టువారి ఎదుట హాజరై నీ సంజాయిషీని స్వయంగా గానీ, లాయర్ ద్వారా గానీ తెలుపుకొనవలసినదిగా నిన్ను ఆదేశించడమైనది. పై తేదీ యందు నీవు హాజరు కానియెడల నీ పరోక్షమందు పై నెంబరు ఇ.పి.ని తీర్మానించెదరు.

వాయిదా: **07-11-2025**

(పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

శ్రీ పెన్నా కృష్ణయ్య
శ్రీ నాదెళ్ళ యల్లమందరావు
డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్సు
కందుకూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

NOTICE

IN THE COURT OF THE ADDL SENIOR CIVIL JUDGE AT, BAP ATLA.

I.A.No: 405/2025
in
O.S.No: 18/2013

Between:
1. Chebrolu Lalitha Moses.
2. Chebrolu Jashua Jalander.
3. Chebrolu Mary Sujatha.
4. Chebrolu Mary Sukanya
(Died on 20-07-2021).
5. Chebrolu Daniel....Petitioners/Plaintiffs

Vrs.

1. Chebrolu Sundararao.
2. Chebrolu Dharamarao,
3. Neela Bhagyamma
(died on20-05-2022).
4. Chebrolu Hanumath.
5. Chebrolu Maruthi
6. Chebrolu Anjani Devi.
7. Neela Yesu Bakthi (died).
8. Sarala (Ex-party ..... Respondents.

NOTICE TO R.4. R.5 AND R6

4. Chebrolu Hanumath S/o Chebrolu Musilaiah @ Abraham Hindu, age 30 years, Private Job. R/o Pittalavanipalem Village and Mandal, Bapatla District.
5. Chebrolu Maruthi S/o Chebrolu Musilaiah @ Abraham Hindu, age 30 years, Private Job. R/o Pittalavanipalem Village and Mandal, Bapatla District.
6.Chebrolu Anjani Devi D/o Chebrolu Musilaiah @ Abraham Hindu, age 25 years, Private Job,R/o Pittalavanipalem Village and Mandal, Bapatla District.

పై నెంబరు దావాలోని I.A.No: 405/2025 మీ NOTICE నిమిత్తం 5-11-2025కు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టులో ఉదయం 10: 30 గంటలకు హాజరై సంజాయిషి చెప్పుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించెదరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదాతేదీ : 05-11-2025

ఇట్లు.
ఇమ్మడిశెట్టి సురేష్‌బాబు,
వాది తరుపు న్యాయవాది,
బాపట్ల.

మహారాజశ్రీ గౌరవనీయులైన ఫ్యామిలీ కోర్టు మరియు ఎనిమిదవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

OS No : 28/2023

Between
మారెడ్డి ఆంజనేయరెడ్డి @ ఆంజనేయులురెడ్డి
S/o అనంతారెడ్డి R/o డోర్ నెంబర్ 1-3-57/10B
గుజ్జనగుండ్ల గుంటూరు .... వాది
మరియు
చోడా లత W/o లేట్ వెంకట కొండారెడ్డి
మరియు ఇతరులు .... ప్రతివాదులు

To
D8) చెన్నా సాయి ముకేష్
S/o లేటు చెన్నా చెంగలరావ్ R/o అద్దంకి బజార్, కనిగిరి, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా.

పైనెంబర్ దావాలో కోర్టువారుఎన్ని పర్యాయములు నోటిసు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు కనుక మీకు నోటీసు జారీ నిమిత్తం కోర్టువారు తేది:12-11-2025న వాయిదా వేసియున్నారు మీరు స్వయంగా గాని లేదా మీ లాయర్ గారి ద్వారా గాని ఉదయం గం 10.30 నిమిషాలకు పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 12-11-2025

ఒంగోలు ఇట్లు
తేది:03-11-2025 M.V.V.S వేణు గోపాల్
P.V.R రాఘవరావు
న్యాయవాదులు
ఒంగోలు, ప్రకాశం జిల్లా

NOTICE

IN THE COURT OF THE ADDL SENIOR CIVIL JUDGE AT, BAP ATLA.

I.A.No: 406/2025
in
O.S.No: 18/2013

Between:
1. Chebrolu Lalitha Moses.
2. Chebrolu Jashua Jalander.
3. Chebrolu Mary Sujatha.
4. Chebrolu Mary Sukanya
(Died on 20-07-2021).
5. Chebrolu Daniel.... Petitioners/Plaintiffs

Vrs.

1. Chebrolu Sundararao.
2. Chebrolu Dharamarao,
3. Neela Bhagyamma
(died on20-05-2022).
4. Chebrolu Hanumath.
5. Chebrolu Maruthi
6. Chebrolu Anjani Devi.
7. Neela Yesu Bakthi (died).
8. Sarala (Ex-party..... Respondents.

NOTICE TO R.4. R.5 AND R6

4. Chebrolu Hanumath S/o Chebrolu Musilaiah @ Abraham Hindu, age 30 years, Private Job. R/o Pittalavanipalem Village and Mandal, Bapatla District.
5. Chebrolu Maruthi S/o Chebrolu Musilaiah @ Abraham Hindu, age 30 years, Private Job. R/o Pittalavanipalem Village and Mandal, Bapatla District.
6.Chebrolu Anjani Devi D/o Chebrolu Musilaiah @ Abraham Hindu, age 25 years, Private Job,R/o Pittalavanipalem Village and Mandal, Bapatla District.

పై నెంబరు దావాలోని I.A.No 406/2025 మీ NOTICE నిమిత్తం 05-11-2025కు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టులో ఉదయం 10:30 గంటలకు హాజరై సంజాయిషి చెప్పుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించెదరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదాతేదీ : 05-11-2025

ఇట్లు.
ఇమ్మడిశెట్టి సురేష్‌బాబు,
వాది తరుపు న్యాయవాది,
బాపట్ల.

ఆర్డర్ 21, రూల్ 22 సి.పి.సి.నోటీసు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No : 93/2025
in
O.S. No : 23/2018

సూరె వెంకట విజయకుమార్ ..డిక్రీ హోల్డర్
ఎదిరి
ముక్కర ఆది చంద్రశేఖర్‌రెడ్డి ..జె.డి.ఆర్

To,
జె.డి.ఆర్ :
ముక్కర ఆది చంద్రశేఖర్‌రెడ్డి తండ్రి శంకరరెడ్డి,
వయస్సు - 55సం.లు, హిందు, వ్యాపారం,
నల్లగట్ల గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

ఈనెంబరు అమలు అర్జీలో కోర్టులో డిపాజిట్లో వుంటున్న మొత్తమును జప్తు చేసి వసూలు చేసుకొను నిమిత్తం నీ పైన డి.హెచ్.ఆర్ అమలు ఆర్జీని దాఖలు చేసుకొనియున్నాడు. సదరు అమలు అర్జీలో ఆర్డర్ 21, రూల్ 22 సి.పి.సి. నోటీసు నిమిత్తము 12-11-2025వ తేదీకి వాయిదా వున్నది. సదరు అమలు అర్జీలో నీకేమైన ఆక్షేపణలు వున్న యెడల 12-11-2025వ తేదిన ఉదయం 10:30 గం.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలయును లేని యెడల నీ పరోక్షమునందు అమలు అర్జీని విచారించి తీర్మానించబడునని నీకు తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతిన //

స్థలం : గిద్దలూరు
తేదీ : 31-10-2025 ఇట్లు
శ్రీ యస్.వి.నాగేంద్రబాబు,
డి.హెచ్.ఆర్ పరం అడ్వకేట్,
గిద్దలూరు.

NOTICE

IN THE COURT OF THE ADDL SENIOR CIVIL JUDGE AT, BAP ATLA.

I.A.No: 407/2025
in
O.S.No: 18/2013

Between:
1. Chebrolu Lalitha Moses.
2. Chebrolu Jashua Jalander.
3. Chebrolu Mary Sujatha.
4. Chebrolu Mary Sukanya
(Died on 20-07-2021).
5. Chebrolu Daniel ...Petitioners/Plaintiffs

Vrs.

1.Chebrolu Sundararao.
2. Chebrolu Dharamarao,
3. Neela Bhagyamma
(died on20-05-2022).
4. Chebrolu Hanumath.
5. Chebrolu Maruthi
6. Chebrolu Anjani Devi.
7. Neela Yesu Bakthi (died).
8. Sarala (Ex-party ..... Respondents.

NOTICE TO R.4. R.5 AND R6

4. Chebrolu Hanumath S/o Chebrolu Musilaiah @ Abraham Hindu, age 30 years, Private Job. R/o Pittalavanipalem Village and Mandal, Bapatla District.
5. Chebrolu Maruthi S/o Chebrolu Musilaiah @ Abraham Hindu, age 30 years, Private Job. R/o Pittalavanipalem Village and Mandal, Bapatla District.
6.Chebrolu Anjani Devi D/o Chebrolu Musilaiah @ Abraham Hindu, age 25 years, Private Job,R/o Pittalavanipalem Village and Mandal, Bapatla District.

పై నెంబరు దావాలోని I.A.No 407/2025 మీ NOTICE నిమిత్తం 05-11-2025 కు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టులో ఉదయం 10: 30 గంటలకు హాజరై సంజాయిషి చెప్పుకొనగలరు. లేనియెడల మీపరోక్షమున తీర్మానించెదరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదాతేదీ : 05-11-2025

ఇట్లు.
ఇమ్మడిశెట్టి సురేష్‌బాబు,
వాది తరుపు న్యాయవాది,
బాపట్ల.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No.531/2021
O.S.No.97/2017

నల్లపు వేణు - పిటిషనరు / వాది
వర్సెస్
1. వరికూటి నరసారెడ్డి (డైడ్)
& వగైరా - రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

టు,
R3. **వరికూటి మాలకొండయ్య @ మాలకొండారెడ్డి,**
S/o **నరసారెడ్డి,** సుంకిరెడ్డిపాలెం గ్రామం,
పొన్నలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని పిటిషను లో మీరు ప్రతివాది/రెస్పాండెంట్స్‌గా ఉన్నారు. మీరు పై కోర్టు నుండి అనేక సార్లు వాది నోటీసులు పంపినను మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయమని ఉత్తర్వులు వేసి, పై నెంబర్ దావాను **తేది: 06-11-2025** కి వాయిదా వేసివున్నారు. కావున ఆ దినము **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 06-11-2025

ఇట్లు
సిహెచ్. హరికృష్ణ
న్యాయవాది, కందుకూరు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No.529/2021
O.S.No.97/2017

నల్లపు వేణు - పిటిషనరు / వాది
వర్సెస్
1. వరికూటి నరసారెడ్డి (డైడ్)
& వగైరా - రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

టు,
R3. **వరికూటి మాలకొండయ్య @ మాలకొండారెడ్డి,**
S/o **నరసారెడ్డి,** సుంకిరెడ్డిపాలెం గ్రామం,
పొన్నలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని పిటిషను లో మీరు ప్రతివాది/రెస్పాండెంట్స్‌గా ఉన్నారు. మీరు పై కోర్టు నుండి అనేక సార్లు వాది నోటీసులు పంపినను మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయమని ఉత్తర్వులు వేసి, పై నెంబర్ దావాను **తేది: 06-11-2025** కి వాయిదా వేసివున్నారు. కావున ఆ దినము **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 06-11-2025

ఇట్లు
సిహెచ్. హరికృష్ణ
న్యాయవాది, కందుకూరు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No.527/2021
O.S.No.97/2017

నల్లపు వేణు - పిటిషనరు / వాది
వర్సెస్
1. వరికూటి నరసారెడ్డి (డైడ్)
& వగైరా - రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

టు,
R3. **వరికూటి మాలకొండయ్య @ మాలకొండారెడ్డి,**
S/o **నరసారెడ్డి,** సుంకిరెడ్డిపాలెం గ్రామం,
పొన్నలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని పిటిషను లో మీరు ప్రతివాది/రెస్పాండెంట్స్‌గా ఉన్నారు. మీరు పై కోర్టు నుండి అనేక సార్లు వాది నోటీసులు పంపినను మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయమని ఉత్తర్వులు వేసి, పై నెంబర్ దావాను **తేది: 06-11-2025** కి వాయిదా వేసివున్నారు. కావున ఆ దినము **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 06-11-2025

ఇట్లు
సిహెచ్. హరికృష్ణ
న్యాయవాది, కందుకూరు.

మృత్యు దారి

(మొదటిపేజీ తరువాయి)

ఏరియా ఆసుపత్రికి తరలించి.. పోస్టుమార్టం నిర్వహించారు. సోమవారం సాయంత్రమే అంత్యక్రియలు కూడా చేశారు.

రహదారులపై మృత్యుఘోష

కర్లపాలెం సత్యవతి పేట పరిసర ప్రాంతాలల్లో గతంలో కూడా ఇదే విధంగా పలు ప్రమాదాలు జరగడంతో పలువురు మరిచెందారు. ఒక ప్రమాదం జరిగిన తరువాత ఆ పరిసర ప్రాంతం లో రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు ప్రమాద హెచ్చరిక బోర్డులు గానీ, రేడియం స్టిక్కర్లు కానీ ఏర్పాటు చేసి వున్నట్లైతే ఈ ప్రమాదాలు జరుగకుండా వుంటాయని స్థానిక ప్రజలు అంటున్నారు. గతంలో కర్లపాలెం పోలీస్ వారు నో ఆక్సిడెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తూ వాహన దారులకు అవగాహన కల్పిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టారు. అదేవిధంగా కర్లపాలెం జాతీయ రహదారులపై పెట్రోలింగ్ నిర్వహిస్తే కొంత మేరకు ప్రమాదాలు నివారించవచ్చని స్థానికులు కోరుతున్నారు.

మాపైనే కేసులు పెడతారా.?

(మొదటిపేజీ తరువాయి)

అదే గ్రామానికి చెందిన శ్రీనివాసులురెడ్డి, బాలఓబులేరెడ్డిలకు చెందిన గొర్రెలు మేశాయి. దీనిపై దళితులు ప్రశ్నించినందుకు రెండు గ్రూపుల మధ్య వాదోపవాదాలు జరిగాయి. సోమవారం ఉదయం దళిత కాలనీ చెందినవారు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ప్రకారం విచారించడానికి పోలీసులు మధ్యాహ్నం వెళ్లారు. 'మా మీదనే కేసు పెట్టి పోలీసులను తీసుకొస్తారా..' అని శ్రీనివాసులరెడ్డి, బాలఓబులరెడ్డి నేతత్వంలో దాదాపు 50 మంది దుండగులు కర్రలు, మారణాయుధాలతో పోలీసుల ఎదుటే దళితులను ఇష్టారీతిన కొట్టారు. దాడిలో కంఠం ఏసుదాసు, కంఠం రామయ్య, యోసోబు, ఎలిసెమ్మ, కోటయ్య, యెహోషువాలకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. రెండు గ్రూపులపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురాం, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కంకణాల వెంకటేశ్వర్లు ఒంగోలు రిమ్స్ ఆసుపత్రికి వెళ్లి.. బాధితులను పరామర్శించారు. బాధితులపై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి.. తక్షణమే వారిని అరెస్టు చేయాలని, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్సీ కమిషన్ ఛైర్మన్, జిల్లా ఎస్పీ బండ్లమూడి దళిత కాలనీ సందర్శించి, బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

ఊరించి..వదిలేశారా.?

(మొదటిపేజీ తరువాయి)

డెయిరీకి కొన్నారు. డెయిరీ ఆస్తుల విలువ రూ.1200 కోట్లుగా అంచనా. ఇంతటి ప్రాధాన్యత ఉన్న డెయిరీని మూతపెట్టి చిన్నచిన్న పరిశ్రమలు ఎవరైనా పెడతామంటే వారికి విలువైన భూములు కేటాయిస్తున్నారు. అసలు ఫ్యాక్టరీలు పెట్టిందే లేదు. వాన్‌ఫిక్, దొనకొండ, కనిగిరి సెజ్‌లలో ఏ ఫ్యాక్టరీలు పెట్టారో చెప్పాల్సిన అవసరం లేదు. కనిగిరి ప్రాంతంలో రిలయన్స్ సంస్థ బయోఇంధనం ఫ్యాక్టరీ పెడతామంటే వారికి 5 వేల ఎకరాలు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నారు. జిల్లా కేంద్రంలో విలువైన సంపదతో ఉన్న జిల్లా డెయిరీపై మాత్రం మీమాంస కొనసాగుతోంది. దాని భూములపైనా బడాల కన్ను పడింది. పిపిపి పద్ధతిలో ఎవరికో ఒకరికి కట్టబెట్టేందుకు ఆలోచిస్తున్నారే తప్ప దాన్ని ప్రభుత్వం ఆధీనంలోనే నడపాలనే ఆలోచన లేదు. పాడి రైతుల సంక్షేమం కోసం బదిలీపై వెళ్లిన కలెక్టర్ అన్సారియా సిఎం చంద్రబాబు నిర్వహించే కలెక్టర్ల సమావేశంలో జిల్లా డెయిరీపై నివేదిక ఇచ్చారు. దీనికి రూ.75 కోట్లు నిధులు కేటాయిస్తే తిరిగి పునరుద్ధరించడానికి ఉన్న అవకాశాలను నివేదించారు. దానిపై జిల్లా మంత్రులు గానీ, ఎమ్మెల్యేలు గానీ పట్టించుకోలేదు. అసెంబ్లీలో ప్రస్తావించాల్సిన అంశం ఇదే. దీనిపై ఎవరూ ఏనాడూ నోరు విప్పిన దాఖలాల్లేవు. ఇప్పటికైనా జిల్లా డెయిరీపై ఇచ్చిన హామీ నెరవేర్చాలి. తిరిగి పునరుద్ధరించే మార్గాలు అన్వేషించాలి. ఎన్‌డిడిబికి అప్పగించడమే ప్రత్యామ్నాయమని డెయిరీ ఉద్యోగులు సూచిస్తున్నారు.

నేడు ఏఎంఆర్‌తో చర్చలు

(మొదటిపేజీ తరువాయి)

అంశాలను ఫ్యాక్టరీ యజమానులు సిద్ధం చేసుకొని వెళుతున్నారు. మంగళవారం నాడు జరిగే చర్చల కోసం ఫ్యాక్టరీ యజమానులు కళ్లల్లో ఒత్తులు వేసుకొని ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే నెల 15 రోజులు పాటు గ్రానైట్ పరిశ్రమ పూర్తిగా స్తంభించింది. ఏఎమ్ఆర్ సమస్య వచ్చాక గ్రానైట్ పరిశ్రమపై ఆధారపడి నడుస్తున్న అనుబంధ పరిశ్రమలు, ప్రత్యక్ష పరోక్ష జీవనోపాధి పొందుతున్న లక్షలాది మంది కార్మికులు, ఉద్యోగులు రోడ్డున పడ్డారు. సామాన్యులు నివాసాలు కట్టుకోవాలన్నా, స్వేచ్ఛగా మట్టి, కంకర, తోలుకోవాలన్నా భయపడాల్సి వస్తోంది. గ్రానైట్ ఎగుమతులు దాదాపు పూర్తిగా స్తంభించాయి. అటు గ్రానైట్ గనుల యజమానులు, ఫ్యాక్టరీ యజమానులు తీవ్ర నిరాశలో కొట్టుమిట్టాడుతున్నారు



కోటయ్యను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

పార్టీ కోసం పనిచేయాలి : ఉగ్ర

ప్రజాశక్తి -హనుమంతునిపాడు


తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేయాలని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. టిడిపి ఎస్‌సి సెల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమితులైన బలసాని కోటయ్యను కనిగిరిలోని అమరావతి గ్రౌండ్‌లో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, టిడిపి నాయకులు సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా బలసాని కోటయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు ఎస్‌సి సెల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.పార్టీ అభివృద్ధి కోసం స్థానిక నాయకులతో కలిసి పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, సర్పంచి సానికొమ్ము బ్రహ్మారెడ్డి, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు కత్తి తిరుపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చీకటి వెంకటసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, సుమిత్ర తిరుపతిరెడ్డి,తాతపూడి బుజ్జి, యర్రయ్య, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-శింగరాయకొండ



దీపక్ గౌడ



శ్రేయాన్ బక్షి

విజయవాడలోని పిఎన్‌టి కాలనీ రవీంద్ర కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన కరాటే, కుంగ్ఫ్, కట్ట, త్వైకొండో ఓపెన్ ఛాంపియన్ షిప్ పోటీలలో శింగరాయ కొండలోని స్మార్ట్ జెన్ విద్యార్థులు ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలక ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్ గీతా రాణి తెలిపారు. పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న దీపక్ గౌడ అండర్-12 విభాగంలో సెకండ్ ప్రైజ్ సాధించినట్లు తెలిపారు. ఫైట్‌లో మూడవ తరగతి విద్యార్థి శ్రేయాన్ బక్షి అండర్ -12 విభాగంలో సెకండ్ ప్రైజ్ సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ గీతారాణి మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొంది స్తాయని తెలిపారు. అదేవిధంగా పోటీ తత్వాన్ని, ఏకాగ్రతను ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని తెలిపారు. విజేతలు దీపక్ గౌడ, శ్రేయాన్ బక్షిని అభినందించారు.



డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఐద్వా నాయకులు

ఆర్‌టిసి డిపో మేనేజర్‌కు వినతి

ప్రజాశక్తి- కనిగిరి

ఆర్‌టిసి ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కండక్టర్లను ఏర్పాటు చేయాలని కోరుతూ ఐద్వా నాయకులు డిపో మేనేజర్ సయానా బేగంకు సోమ వారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ప్రయోజనకరంగా ఉందన్నారు. ఎక్స్‌ప్రెస్ సర్వీసులలో డ్రైవరే కండక్టర్ విధులు నిర్వహించాల్సి రావడం వల్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరేందుకు ఆలస్యం అవుతుందన్నారు. పల్లె వెలుగు బస్సుబస్సుల్లో కండక్టర్ ఉండటం వల్ల ఎక్స్‌ప్రెస్ బస్సు కంటే ముందుగానే ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు ప్రసన్న,ఆదిలక్ష్మి, నిర్మల, రత్తమ్మ, రుఫియా, మల్లేశ్వరి, రత్నా,తిరుపతమ్మ, శాంతకుమారి, ఎలిషమ్మ పాల్గొన్నారు.

ఎన్ని అర్జీలిచ్చినా..

(మొదటిపేజీ తరువాయి)

వద్దకు చేరింది. అక్కడి నుండి చినగంజాం విద్యుత్ ఏఈకి పంపారు. ఈ సమస్య తన పరిధిలోది కాదని ఏఈ సమాధానం చెప్పారు. పొలాన్ని స్వాధీనం చేయడం లేదని, అందుకే పురుగు మందు సేవించి.. ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డానని తెలిపారు. న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తానని చెప్పారు.



వినతులు స్వీకరిస్తున్న ఆర్‌డిఒ రామలక్ష్మి

అర్జీలకు పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి -రేపల్లె

స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్డీఒ ఎన్ రామలక్ష్మి పిర్యాదు దారుల నుండి వినతులు స్వీకరించారు.సబ్ డివిజన్ వ్యాప్తంగా సమస్యలు స్వీకరించి పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు సిఫార్సు చేసినట్లు తెలిపారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి శాస్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఆయా సమస్యలు నిర్ణీత గడువులోపు పరిష్కారమయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు.



ఎంఈఓ ఒకటి శివ కోటేశ్వరావును సత్కరిస్తున్న దృశ్యం

అవార్డు గ్రహీతకు సన్మానం

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక ఎంఆర్‌సి భవనం వద్ద విశ్వజనని అవార్డు గ్రహీత, ఎంఇఒ అల్లూరి శివకోటేశ్వరరావును ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కడు పేదరికం నుంచి వచ్చానని తెలిపారు. పేదరికం ద్వారా సమస్యలు ఎలా అధిగమించాలో తెలుసుకోగలిగానని, ఆ పేదరికం ద్వారానే ఒక సాధారణ ఉపాధ్యాయుడిగా ప్రవేశం చేసి నేడు ఎంఇఒగా బాధ్యతలు నిర్వహిస్తున్నానని చెప్పారు. తనకు అనేక అవార్డులు వచ్చినా కానీ తనకు మనసుకు దగ్గరగా సన్మానించడం, తనకు మధురానుభూతి కలిగించిందని తెలిపారు. ఎంఇఒ పండలనేని వెంకటరామయ్య మాట్లాడుతూ ప్రతిభను సమాజం గుర్తిస్తుందని, నేడు మన ఎంఈఓకి విశ్వజీనీ సేవారత్న అవార్డు వచ్చిందిని చెప్పారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శ్రీమన్నారాయణ

పోటీ పరీక్షలపై అవగాహన

ప్రజాశక్తి - కర్లపాలెం

ప్రేరణ, ఆసక్తి విజయానికి మొదటి మెట్టని మానసిక నిపుణులు పిన్నిబోయిన శ్రీమన్నారాయణ అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాల హెచ్‌ఎం టి విజయశ్రీ అధ్యక్షతన విద్యార్థినీ, విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు నిర్వహించారు. నేటి విద్యార్థులు అద్భుతమైన శక్తిసామర్థ్యాలు, సాంకేతిక నైపుణ్యం కలిగి ఉన్నప్పటికీ అనవసరమైన వ్యాపకాలతో శక్తి సామర్థ్యాలు, సాంకేతికతను మరుగున పడవేస్తున్నారని అన్నారు. వారికి ఈ ప్రేరణ, మోటివేషన్ తరగతులు ఎంతో ఉపయోగకరమని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇనకొల్లు పోలీసురావు, రాజేష్, ఉదయ్, ఎం వీరజ్యోతి, ఫ్రాన్సిస్, భవాని దేవి, ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి అద్దంకి

పట్టణంలో కొత్తగా నిర్మించిన టవర్ లైన్ పైకి కొత్త లైను ఏర్పాటు చేసే క్రమంలో రాజీవ్ కాలనీ, మధురానగర్, బిక్షాలకాలనీ, ఒంగోలు రోడ్డులో మంగళవారం ఉదయం 8 నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డిఇఇ దామోదరం తెలిపారు. వాడుక అవసరాలకు నీళ్లు ముందుగానే పట్టుకోవాలని సూచించారు. విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

వరద పాపం గత ప్రభుత్వానిదే : ఏలూరి

ప్రజాశక్తి - పర్చూరు

గత పాలకుల నిర్లక్ష్యమే వరద విపత్తులకు కారణమని, గత ఐదేళ్ల వరద కాలువల నిర్వహణ లేక ఎలాంటి ఆధునికరణకు నోచుకోక వరద సమయంలో కట్టలు తెగి పంట పొలాలను ముంచేత్తిందని శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు అన్నారు. దీంతో రైతులు తీవ్ర నష్టాలు చూడాల్సి వచ్చిందని అన్నారు. చిన్నగంజాం, ఇంకొల్లు, కారంచేడు మండలాల్లో ఆయన సోమవారం విస్తృతంగా పర్యటించారు. నష్టాల వివరాలు, కాలువల పరిస్థితులు సమీక్షించారు. రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రైతులను ఆదుకునే బాధ్యత తీసుకుంటామని అన్నారు. బకింగ్‌హామ్ కెనాల్, వరద కాలువలు గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యమే ప్రదర్శించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద కాలువలకు ఎలాంటి మరమ్మతులు చేయకుండా వదిలేయడంతో ఈ సారి వరద నీరు నేరుగా పంట పొలాల్లోకి వచ్చిందన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ ఏలూరి సాంబశివరావు

బకింగ్ హామ్ కెనాల్ గండ్లు పరిశీలన

కారంచేడు ప్రాంతంలో బకింగ్‌హామ్ కెనాల్ (కొమ్మమూరు)లో ఏర్పడిన గండ్లను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు. ఇలాంటి కీలక కాలువలు గండ్లు తక్షణమే పూడ్చాలని ఆదేశించారు. వచ్చే వేసవికల్లా వరద కాలువలు సంపూర్ణంగా ఆధునికరిస్తామని పేర్కొన్నారు. ప్రధాన, ఉపకాలువలు, కెనాల్స్ అన్నింటినీ శాస్త్రీయంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. వరద కారణంగా పంట నష్టం అంచనా వేయించి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఓడరేవు, పిడుగురాళ్ల హైవేలో తిమ్మరాజు పాలెం సమీపంలో తుండి వాగును పరిశీలించారు. కాలువ ఆధునికరణ, మరమ్మతులు లేక కాలువ పూడికతో నిండిపోవడం వల్ల వరద నీరు ముందుకు సాగే పరిస్థితి లేక వరద నీరంతా పొలాల్లోకి చేరిందని స్థానిక రైతులు ఆయనకు వివరించారు. తక్షణమే వాగు ఆక్రమణలు తొలగించి ఆధునికరించాలని కోరారు.

డ్రోన్‌తో కలుపుమందు పిచికారీ

మండలంలోని స్వర్ణ, రంగప్ప నాయుడువారిపాలెం పొలాల సరిహద్దులో యువరైతు నాగరాజు డ్రోన్‌ల ద్వారా కలుపు మందు పిచికారీ చేసే విధానాన్ని పరిశీలించారు. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని అన్నారు. రైతులకు ప్రభుత్వం సహాయ పడుతుందని అన్నారు. ఆధునిక సాగుతో తక్కువ ఖర్చుతో అధిక లాభాలు సాధించవచ్చని పేర్కొన్నారు.

బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ



సరుకులు పంపిణీ చేస్తున్న తహశీల్దారు శ్రీనివాసరావు

ప్రజాశక్తి - రేపల్లె

తుఫాను కారణంగా నష్టాన్ని గుర్తించి ఒక్కొక్క కుటుంబానికి 25కేజీల బియ్యం, కందిపప్పు, పంచదార, ఉల్లిపాయలు, బంగాళ దుంపలు వంటి సరుకులు మండలంలోని రావి అనంతవరంలో తహశీల్దారు మోర్ల శ్రీనివాసరావు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను కారణంగా ప్రభావితమైన ప్రజలకు అవసరమైన సరుకులు ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సీఎం చంద్రబాబు నిర్దేశించిన విధంగా సరుకులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధి కోల్పోయిన మత్స్యకారులు, చేనేత కార్మికులు, పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి అందిస్తున్నట్లు తెలిపారు.

నిజాంపట్నం : మొంథా తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొన్న తీరప్రాంత మత్స్యకార కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బియ్యం, నిత్యావసర సరుకులను నిజాంపట్నంలోని రేషన్ షాపుల్లో సోమవారం పంపిణీ చేశారు. జడ్పిటిసి నర్రా సుబ్బయ్య మాట్లాడుతూ మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ సీనియర్ నేత అనగాని శివప్రసాద్ ఆదేశాల మేరకు పేద కుటుంబాలు నష్టపోకూడదనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం పేదలను ఆదుకుటుందని అన్నారు. నిత్యవసరకులు అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, టీడీపీ పట్టణ అధ్యక్షులు ఖాదర్ బాబు, సొసైటీ డైరెక్టర్ లంకె మీరయ్య, కన్నా మీరయ్య, నాయుడు నరసింహామూర్తి పాల్గొన్నారు.



నిత్యావసరాలు అందజేస్తున్న జెడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య

పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం

ప్రజాశక్తి - కర్లపాలెం

ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాలంటే దాతలు ముందుకు రావాలని, అప్పుడే పాఠశాలలు ఎంతో అభివృద్ధి చెందుతాయని నర్రావారిపాలెం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం నాంచారయ్య పేర్కొన్నారు. స్థానిక పాఠశాలలో భారత సైన్యంలో ఉద్యోగం చేస్తున్న మరక మాధవ గోపి, ప్రసన్న కుమారుడు ప్రియాంష్ సాయి కృష్ణ జన్మదిన సందర్భంగా పాఠశాల విద్యార్థులందరికీ నూతన వస్త్రాలు అందజేసి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు బట్టలు, భోజనం అందజేసిన మాధవ గోపి ప్రసన్న దంపతులకు ధన్యవాదాలు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరక గోవిందరాజు, విద్య కమిటీ చైర్మన్ గుణ్ణం పేర్లయ్య, మరక ఆదిలక్ష్మి, కట్టావాద, ఉపాధ్యాయులు నాగ మురళి, నంగు వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



బట్టలు అందజేస్తున్న దాతలు

మానసిక ప్రశాంతతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి - బాపట్ల

మానసిక ప్రశాంతత ఉంటే ఆరోగ్యంగా ఉంటారని శాసన మండలి మాజీ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. ఎస్ఎన్‌పి అగ్రహారంలోని గంగా పార్వతీ వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పట్టణంలో పేరం గరుడాచలం తూర్పు సత్రం ఆవరణలో ఐదు రోజుల పాటు జరిగే కార్యక్రమాల్లో భాగంగా అన్నసం తర్పణ ఆయన సోమవారం ప్రారంభించారు. శతాబ్ది ఉత్సవాల వేడుకలకు ప్రముఖులు హాజరు కానున్న నేపథ్యంలో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షించాలని సూచించారు.



అన్న సంతర్పణ ప్రారంభిస్తున్న సతీష్ ప్రభాకర్



టీటీడీ దర్శించుకున్న ఎమ్మెల్యే కొండయ్య కుటుంబం

శ్రీవారిని దర్శించుకున్న ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - చీరాల

శాసన సభ్యులు ఎంఎం కొండయ్య కుటుంబ సభ్యులతో కలసి తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారిని సోమవారం దర్శించుకున్నారు. నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ కుమార్తె పుట్టేంట్రుకల వేడుక టిటిడిలో వైభవంగా నిర్వహించారు. రంగనాయకుల మండపంలో నిర్వహించిన వేడుకలో బంధు, మిత్రులు, ఆత్మీయులు పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని చీరాల నగర్, కొత్తపాలెం పంచాయతీల్లో ముంథా తుఫాన్ బాధితులైన యానాదులకు పొన్నం శివకుమార్ ఫౌండేషన్ తరుపున 120 మంది పేదలకు సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పొన్నం వెంకటరావు, అసాది వీర్లంకారెడ్డి, టిడిపి గ్రామ అధ్యక్షుడు సిహెచ్ లక్ష్మి, పంచాయతీ సెక్రెటరీ చక్రవర్తి, గవిని సోమయ్య, బక్క సుబ్బారెడ్డి, బక్క వీరారెడ్డి, గవిని బ్రహ్మయ్య, పూర్ణ, మరక రమేష్, నాగిరెడ్డి పాల్గొన్నారు.



అద్దంకిలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న రోటరీ ప్రతినిధులు

అద్దంకి : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అద్దంకి పాత దరిశి రోడ్డులోని ఎస్టీకాలనీ 16 కుటుంబలకు ముద్దపాటి శ్రీనివాసరావు (టీచర్) సౌజన్యంతో దుప్పట్లు పంపిణీ చేశారు. ముద్దపాటి శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా పేదలకు దుప్పట్లు వితరణ చేసినందుకు రోటరీ అధ్యక్షులు పూర్ణ చంద్రరావు అభినందించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బాచిన శివధర పూర్ణచంద్రరావు, సెక్రటరీ అళహరి హరి ప్రసాద్, చప్పిడి వీరయ్య, వూటుకూరి రామకోటేశ్వరరావు, పువ్వాడ రామకోటేశ్వరరావు, అద్దంకి లేవీ ప్రసాద్, షేక్ మహమ్మద్ రఫీ, అంజాద్ భాష, చిన్ని కామేశ్వరరావు, శ్రీనివాసాయి, శ్రీధర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
5
మంగళవారం 4 నవంబర్ 2025

అర్జీలను శ్రద్ధతో పరిష్కరించాలి

జాయింట్ కలెక్టర్ భావన

ప్రజాశక్తి-బాపట్ల

ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వస్తారని, ప్రజల నుండి వచ్చిన అర్జీలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ భావన అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ భావన నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. జిల్లాలో తుఫాను ప్రభావం వల్ల జరిగిన పంట నష్ట వివరాలను వెంటనే అందజేయాలని అధికారులకు సూచించారు. తుఫాను ప్రభావంవల్ల నష్టపోయిన బాధితులకు నగదు, బియ్యం పంపిణీ పూర్తి చేయాలని చెప్పారు. తుఫాను ప్రభావం వల్ల దెబ్బతిన్న కౌలు రైతులను ఆదుకోవాలని రైతు సంఘాల ప్రతినిధులు జాయింట్ కలెక్టర్‌ని కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. కొల్లూరు మండలం, అనంత గ్రామానికి చెందిన రైతులు విత్తనాల కంపెనీ వారి మాటలు నమ్మి నకిలీ విత్తనాలు వేశామని, వరి పంట దిగుబడిని కోల్పోయామని న్యాయం చేయాలని జాయింట్ కలెక్టర్‌కు రైతులు అర్జీ ఇచ్చారు. ఈ విషయంపై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ విచారణ చేపట్టి.. చర్యలు తీసుకోవాల్సిందిగా రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. ఈనెల 1వ తేదీన భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా 95 శాతం పెన్షన్లు పంపిణీ చేసిన బాపట్ల మున్సిపాలిటీ వెస్ట్ బాపట్ల సచివాలయ సిబ్బంది చిమట వెన్నెలను జాయింట్ కలెక్టర్ జ్ఞాపిక ఇచ్చి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ జి.గంగాధర్ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డ్వామా పిడి విజయలక్ష్మి, డిఆర్‌డిఎ పిడి లవన్న, ఐ.సి.డి.ఎస్ పిడి రాధామాధవి, జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామరెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటేశ్వరావు మార్కెటింగ్ శాఖ ఏడి రమేష్ పాల్గొన్నారు.

కౌలు రైతులకు

గుర్తింపు కార్డులు ఇవ్వాలని ధర్నా

ప్రజాశక్తి-బాపట్ల

మొంథా తుపాను పంట నష్టాన్ని నష్టపోయిన కౌలు రైతులకే ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి బి. కొండయ్య డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కౌలు రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ జిల్లాలో లక్ష కౌలు కార్డులు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం అందులో మూడోవంతు కూడా ఇవ్వలేకపోయిందన్నారు. భూ యజమాని అంగీకరించడం ద్వారా కౌలు చేసే రైతులకు కౌలు కార్డులు రావడం లేదని, అందు వల్ల భూ యజమానితో నిమిత్తం లేకుండా కౌలుకు చేసే రైతులందరికీ కౌలు కార్డులు ఇవ్వాలని కొండయ్య డిమాండ్ చేశారు. 80 శాతం భూమిని



ధర్నా చేస్తున్న నాయకులు, కౌలు రైతులు

కౌలు రైతులు సాగు చేస్తున్నారని, అన్నదాత సుఖీభవ కౌలు కార్డులు ఇవ్వకుండా.. అవి భూ యజమానులకు ఇవ్వడం ఏమిటని కౌలు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య ప్రశ్నించారు. ఈ తుపాన్ వల్ల తీవ్రంగా నష్టపోయిన కౌలు రైతులకు రుణాలు ఇస్తామని ఎస్‌ఎల్‌బిసి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ బ్యాంకర్లు రుణాలు ఇవ్వడం లేదన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కౌలురైతు సంఘం నాయకులు సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమోహన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.నాగరాజు, కౌలు రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.ఏడుకొండలు, ప్రకాశం ఇశ్రాయేలు, గొరిగిపూడి కోటయ్య, సుదర్శన్, శామ్యూలు, యాజలి సాంబశివరావు, సుబ్బారావు పాల్గొన్నారు.

ఐదేళ్లుగా జీతాల్లేవు..

జేసీకి కారంచేడు పంచాయతీ సిబ్బంది వినతి

ప్రజాశక్తి-బాపట్ల

ఐదేళ్లుగా తమకు జీతాలు అందడం లేదని మండల కేంద్రమైన కారంచేడు గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బంది సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ భావనకు అర్జీ అందజేశారు. పంచాయతీ కార్మికులు ఎందుకు జీతాలు చెల్లించడం లేదని జిల్లా పంచాయతీ అధికారిని జేసీ నిలదీశారు. కారంచేడు గ్రామపంచాయతీలో రెండేళ్ల క్రితం ఉద్యోగ విరమణ చేసిన కార్మికులకు వారికి చెల్లించాల్సిన రాయితీలు ఎందుకు చెల్లించలేదని డిపిఓని జెసి ప్రశ్నించారని గ్రామపంచాయతీ పరిశుద్ధ్య కార్మికురాలు టీ పెంచలమ్మ ఈ సందర్భంగా విలేకరులకు తెలిపారు. టి. పోలయ్య, షేక్ నూర్జహాన్, పెంచలమ్మ, సోమమ్మ ఈ నలుగురికి జీతాలు చెల్లించే వరకు కలెక్టర్ కార్యాలయం వద్ద ఎన్ని రోజులైనా నిరసన దీక్ష చేస్తామని బాధితులు తెలిపారు.

పాడి గేదెలకు రుణాల్పిస్తానని మోసం

ప్రజాశక్తి-బాపట్ల

బ్యాంకు ద్వారా పాడి గేదెలకు రుణం ఇప్పిస్తానని చెప్పి.. తమ వద్ద నుండి రూ.3 లక్షలు తీసుకొని సమాధానం చెప్పడం లేదని చెరుకుపల్లి మండలం, తూర్పు పాలెం గ్రామపంచాయతీకి చెందిన పదిమంది మహిళలు సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలో వినతి పత్రం అందజేశారు. తాము చెల్లించిన డబ్బులను అతని వద్ద నుండి ఇప్పించాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో మత్తి రాజ్యలక్ష్మి గాదె బుజ్జి, కె. చిట్టి, పి.రమాదేవి, ఎం.వెంకటలక్ష్మి, కావూరి లక్ష్మి, పూషడపు రమణ, కంచర్ల రూతు, మత్తి మౌనిక ఉన్నారు.

కార్పొరేషన్ కౌన్సిల్‌లో వింత పోకడ

- రద్దు చేసిన అంశాలకు వివరణ ఇవ్వరా.?
- విమర్శలు చేస్తున్న కార్పొరేటర్లు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ఇంజినీరింగ్ అధికారులు వింత పోకడకు పోతున్నారు. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ సమావేశాలలో వివిధ పనులకు సంబంధించి అజెండాలో చేర్చిన అంశాలు కౌన్సిల్‌లో రద్దు చేస్తే ఎందుకు చేశారో అధికారులు కనీసం వివరణ ఇవ్వట్లేదు. అధికారుల తీరు పట్ల సర్వత్రా విమర్శలు వినవస్తున్నాయి. ఇటువంటి చర్యలను కొందరు కార్పొరేటర్లు బహిరంగంగా విమర్శిస్తున్నారు.

ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ సమావేశంలో ఒంగోలు మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన సోమవారం జరిగింది. సమావేశంలో అజెండాలో సుమారు 75 అంశాలు కౌన్సిల్ ఆమోదానికి ఉంచారు. ఒన్ని అంశాలను ఆమోదించి, మరికొన్ని అంశాలను రద్దు చేశారు. అజెండాలోని 45, 47 అంశాలను కౌన్సిల్ సమావేశం రద్దు చేసింది. వీటిని ఎందుకు రద్దు చేశారో కార్పొరేషన్ ఇంజినీరింగ్ అధికారులు చెప్పకపోవటం గమనార్హం. టెండర్‌లో ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే మున్సిపల్ ఇంజినీర్ స్థాయిలోనే ఆపివేసే అధికారం ఉంది. అజెండాలో చేర్చారంటే దాదాపు ఆ అంశం ఆమోదం పొందినట్లే.. కేవలం కౌన్సిల్‌లో సభ్యులకు వివరిస్తే ఆమోదం పొంది పనులు ప్రారంభిస్తారు. ఈ అంశాల రద్దు విషయమై ఒకరిద్దరు కార్పొరేటర్లు ప్రశ్నించినా వారికి సరైన సమాధానం దక్కలేదు.

45 అంశం సారాంశం ఇదీ..

ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలోని 50వ డివిజన్ వెంకటేశ్వర కాలనీలో ఆశ్రమం నుంచి జయప్రకాష్ కాలనీ వరకు సిసి డ్రెయిన్ నిర్మాణానికి అంచనా వ్యయం రూ.25 లక్షలతో ఈ-ప్రొక్యూర్‌మెంట్‌లో టెండర్ నోటీసు నెంబర్ 823/ 25-26 టెండర్ పిలిచారు. ఈ టెండర్‌లో ఏ ఒక్కరూ బిడ్ దాఖలు చేయలేదు. దీంతో ఈ టెండర్‌ను తిరిగి రెండో సారి సెప్టెంబర్ 24న పేపర్ ప్రకటన ఇచ్చి ఈ-ప్రొక్యూర్‌మెంట్‌లో టెండర్ నోటీసు 985/25-26 టెండర్ పిలిచారు. ఈ టెండర్‌కు కాంట్రాక్టర్ కండే శ్రీనివాసులు 2.12 శాతం ఎక్కువ 20,77.695.74 బిడ్ దాఖలు చేశారు. ఈ టెండర్ ఆమోదం కోసం కౌన్సిల్‌లో ఉంచారు. ఈ టెండర్‌ను కౌన్సిల్ రద్దు చేసింది. మున్సిపల్ కార్పొరేషన్ ఇంజినీరింగ్ శాఖ అధికారులు ఈ టెండర్‌ను ఎందుకు రద్దు చేశారో వివరణ ఇవ్వలేదు. అదేవిధంగా 47వ అంశంలో ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలోని 50వ డివిజన్ వెంకటేశ్వర కాలనీలో ఆశ్రమం నుంచి జయప్రకాష్ కాలనీ వరకు సిసి రోడ్డు నిర్మాణానికి అంచనా వ్యయం రూ.39.95 లక్షలతో ఈ-ప్రొక్యూర్‌మెంట్‌లో టెండర్ నోటీసు నెంబర్ 824/ 25-26 టెండర్ పిలిచారు. ఈ టెండర్‌లో ఏ ఒక్కరూ బిడ్ దాఖలు చేయలేదు. దీంతో ఈ టెండర్‌ను తిరిగి రెండో సారి సెప్టెంబర్ 24న పేపర్ ప్రకటన ఇచ్చి ఈ-ప్రొక్యూర్‌మెంట్‌లో టెండర్ నోటీసు 986/25-26 టెండర్ పిలిచారు. ఈ టెండర్‌కు కాంట్రాక్టర్ కండే శ్రీనివాసులు 2.12 శాతం ఎక్కువ 32,28.941.47, వివి ఇన్‌ఫ్రా కన్‌స్ట్రక్షన్ 3.99 శాతం ఎక్కువ 32,88,069.17కు బిడ్ దాఖలు చేశారు. కాంట్రాక్టర్ కండే శ్రీనివాసులు, అంచనా రేట్ల కన్నా 2.12 శాతం ఎక్కువగా బిడ్ వేయటంతో టెండర్ ఆమోదం కోసం కౌన్సిల్‌లో ఉంచారు. ఈ టెండర్‌ను కౌన్సిల్ రద్దు చేసింది. ఎందుకు రద్దుచేశారో ఇంజినీరింగ్ అధికారులు వివరణ ఇవ్వలేదు. రద్దు అయిన అంశాలపై పలువురు కార్పొరేటర్లు చర్చించినా అధికారుల నుంచి సరైన సమాధానం లభించలేదు. సమావేశంలో పలు సింగిల్ టెండర్లను ఆమోదించటం గమనార్హం. టెండర్ దశలో ఆమ్యామ్యాలు ఇవ్వకపోవటం వల్లే 45, 47 అంశాలకు ఆమోదం లభించలేదని సమాచారం. ఎన్నికలలో పార్టీ కోసం కష్టపడి పనిచేసి నిబంధనల మేరకు టెండర్లు వేసుకొని వాటిని పొందే సమయంలో రద్దు చేయటం ఏంటని పలువురు బహిరంగంగా విమర్శిస్తున్నారు.


వైద్యులతో మాట్లాడుతున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

పారిశుధ్య కార్మికుడికి కమిషనర్ పరామర్శ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు కార్పొరేషన్ పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికుడు బాలకష్ణ స్పృహ తప్పి పడిపోవడంతో ఆయనను కిమ్స్ హాస్పిటల్‌లో చేర్పించారు. మెదడు నరాలు చిట్లి పోవడంతో వైద్యులు ఆపరేషన్ చేశారు. కిమ్స్ హాస్పిటల్‌లో ఐసియులో చికిత్స పొందుతున్న బాలకృష్ణను సోమవారం నాడు కమిషనర్ కె.వెంకటేశ్వరరావు పరామర్శించారు. ఆయన వెంట ఎంహెచ్‌ఒ వైష్ణవి, ఏసీ భూపాల్‌రెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ పిచ్చయ్య ఉన్నారు.

రైతులను తక్షణమే ఆదుకోవాలి..

కలెక్టర్‌కు ఏఐకేఎంఎస్ వినతి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

మొంథా తుఫాన్ కారణంగా జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు, వరదలతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నాడు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు కే. హనుమంతరావు, వై. చంద్రశేఖర్, నాతాని హనుమంతరావు, చిడితోటి మహేశ్వరరావు, దారా సుబ్బారావు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు నిర్దిష్ట గడువులోగా పరిష్కరిస్తాం..: ఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల

ప్రజల నుండి అందిన అర్జీలను చట్ట పరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 83 మంది అర్జీదారులు సమస్యలను విన్నవించుకున్నారు. కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సహజత్వం ఉట్టిపడేలా భైరవకోనలో ఏర్పాట్లు

ప్రజాశక్తి-సిఎస్‌పురం రూరల్

కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రముఖ పర్యాటక శైవక్షేత్రం భైరవకోనకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం సహజత్వం ఉట్టిపడేలా ఏర్పాట్లు చేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా భైరవకోనలో త్రిముఖ దుర్గాదేవి ఆలయం ముందు ఉన్న కొలనులో నుంచి చంద్రుని కిరణాలు త్రిముఖ దుర్గ దేవిపై పడతాయని, ఆ సమయంలో త్రిముఖ దుర్గాదేవి ముఖ వర్చస్సు తేజో వంతమై పర్యాటకులకు కనువిందు చేస్తుందనే విషయం ప్రచారంలో ఉంది. అయితే ఆలయ ప్రాంగణంలో ఆలయాలపై ఏర్పాటుచేసిన రేకుల కారణంగా ఆ దశ్యం చూసే అవకాశం లేకుండా పోయిందని భక్తులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఆలయ ఈవో వంశీకష్ణారెడ్డి, టిడిపి నాయకుడు, భైరవకోన ఏర్పాట్ల నిర్వాహకుడు ముప్పాళ్ళ శ్యామసుందర్‌రాజు ఆధ్వర్యంలో గతంలో ఉన్న రేకులను తొలగించి నూతనంగా రేకులు ఏర్పాటు చేశారు. కార్తీక పౌర్ణమి రోజున ఈ రేకులను పక్కకు లాగి మిగిలిన రోజులలో యథావిధిగా కప్పి ఉంచేలా రేకులకు చక్రాలు ఏర్పాటు చేశారు. దీంతో పర్యాటకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


చంద్రుని కిరణాలు పడేలా రేకులను అవసరమైనప్పుడు తీసేలా, మళ్లీ యథావిధిగా ఉంచేలా తయారుచేసిన దృశ్యం

భైరవకోన అభివృద్ధికి ప్రత్యేక కృషి

ప్రముఖ పర్యాటక శైవ క్షేత్రం భైరవకోన అభివద్ధికి ప్రత్యేక కషి చేస్తున్నట్లు టిడిపి నాయకులు, ఆలయ అభివృద్ధి పనుల నిర్వాహకుడు ముప్పాళ్ళ శ్యామసుందర్‌రాజు తెలిపారు. ఎండ, వానకు భక్తులు ఇబ్బందులు పడకుండా క్యూలైన్లపై రేకుల షెడ్లు ఏర్పాటు చేశామన్నారు. ఆలయ ప్రాంగణంలో క్యూలైన్లకు స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్యూలైన్లలో వేచి ఉండే భక్తుల కోసం తాగునీటి సౌకర్యం కల్పించామన్నారు. తన స్వంత నిధులను ఖర్చు చేసి ఆలయం వద్ద అభివద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.


ముప్పాళ్ళ శ్యామసుందర్‌రాజు



శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ ఏలూరి సాంభశివరావు

శ్రీ సీతారామస్వామి ఆలయ శంకుస్థాపన

ప్రజాశక్తి - ఇంకొల్లు

చిన్నగంజాంలో శ్రీ సీతారామస్వామి ఆలయం శంకుస్థాపనకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హాజరై శాస్త్రోక్తంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆలయం సుమారు 40 ఏళ్లగా ధూప దీప నైవేద్యాలకు నోచుకోలేదన్నారు. స్థానికుల కోరిక మేరకు రామచంద్రుడి సంకల్పంతో శంకుస్థాపనకు నాంది పలికామని అన్నారు. 200 ఏళ్ల క్రితం విగ్రహాలు సైతం చెక్కుచెదరకుండా దివ్య తేజస్సుతో ప్రకాశిస్తున్నాయని పేర్కొన్నారు. గత ఎన్నికల సమయంలో స్థానిక ప్రజలు కోరిక మేరకు తాను తీసుకున్న సంకల్పం రూపుదిద్దుకుంటోందని అన్నారు. కార్యక్రమంలో ధర్మకర్త రామ సుబ్బారావు, కమిటీ అధ్యక్షుడు వెంకట రామానుజన్, ఎండోమెంట్ డిఈ శ్రీనివాసరావు, నాయుడు హనుమంతరావు, పిఎసిఎస్ అధ్యక్షులు బత్తుల శ్రీనివాసరావు, యార్లగడ్డ లక్ష్మి, డైరెక్టర్ శ్రీనివాసరావు, హరిప్రసాద్, ఆజాద్, శ్రీహరి పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

ఘనంగా బిర్సా ముండా జయంతి

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక జడ్పీ స్కూల్లో బిర్సా ముండా జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఎ కో ఆర్డినేటర్ ఎఎల్ఎస్ సత్యసాగర్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకుల ఆదేశాల మేరకు బిర్సా ముండా 151వ జయంతి సందర్భంగా నవంబర్ 1 నుండి 15వరకు జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం నాగిరెడ్డి, సిఆర్ పి ఉమామహేష్ పాల్గొన్నారు.



దెబ్బతింటున్న జాతీయ రహదారి

పగుళ్లిచ్చిన నూతన జాతీయ రహదారి

ప్రజాశక్తి - పర్చూరు

పూర్తిగా ప్రయాణం, వాహనాల రాకపోకలు వదలక ముందే వాడరేవు, పిడుగురాళ్ల జాతీయ రహదారి పర్చూరు ప్రాంతంలో నెర్రెలు ఇచ్చింది. పర్చూరు నుంచి చిలకలూరి పేట వెళ్లే రహదారి మధ్యలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదురుగా రోడ్డు అంచున 100 మీటర్లు, తిమ్మరాజు పాలేనికి సమీపంలో 100 మీటర్లు రోడ్డు అంచులు నెర్రెలు బారాయి. ఇంకా ఈ రహదారిలో పూర్తిగా స్థాయిలో వాహనాలు అనుమతించలేదు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు గుల్ల భారీ కుంగినట్లుగా ఉన్నదని స్థానికులు చెబుతున్నారు. దీనివలన ఈ రహదారిలో అతివేగంగా భారీ వాహనాలు వెళితే పూర్తి స్థాయిలో రోడ్డు విరగబడే ప్రమాదం ఉండదని, జాతీయ రహదారి అధికారులు సరి చేయాల్సిన అవసరం ఉందని చెప్తున్నారు. ఇక్కడ రోడ్డు డ్యామేజీ అయిన సంగతి జాతీయ రహదారి అధికారులకు తెలుసని, దానిపైన తారు గ్రావెల్ మట్టి పోసి పగుళ్ల కనపడకుండా సరి చేశారని, తాత్కాలికంగా తారుపోసి చేతులు దులుపు కున్నారని విమర్శిస్తున్నారు.

వ్యాసరచన విజేతలకు బహుమతులు



పర్చూరులో క్విజ్ పోటీల్లో విజేతులైన విద్యార్థులు



అద్దంకిలో బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - పర్చూరు

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ఇంకొల్లు మండలం పావులూరు జడ్పీ స్కూల్ విద్యార్థిని టి చంద్రహాసిని ప్రథమ బహుమతి సాధించారు. స్థానిక వైఆర్ హైస్కూల్లో క్విజ్ పోటీలు నిర్వహించారు. చినగంజాం మండలం కడవకుదురు జడ్పీ స్కూల్ విద్యార్థిని కె తుషార, ద్వితీయ బహుమతి, చిన్నగంజాం మండలం జడ్పీ స్కూల్ విద్యార్థిని అమృత వర్షిని తృతీయ బహుమతి సాధించినట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో యద్దనపూడి ఎంఈఓ గోపి, హెచ్ఎం రాజశేఖర్, నాగిరెడ్డి పాల్గొన్నారు.

అద్దంకి : స్థానిక ఎంఆర్సి భవనం నందు ఎంఇఓ కెవి శ్రీనివాసరావు, బొమ్మనంపాడు జెడ్పి ఉన్నత పాఠశాల హెచ్ఎం సిహెచ్‌వి శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, వక్తృత్వం పోటీలు నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారని తెలిపారు. కార్యక్రమంలో సాహితీ కౌముది అధ్యక్షులు పుట్టాంరాజు శ్రీరామ చంద్రమూర్తి, జూనియర్ కళాశాల లెక్చరర్ బుచ్చిబాబు, గురకాయపాలెం ఉన్నత పాఠశాల హెచ్ఎం లక్కరాజు సుజాత, జె పంగులురు, బల్లికురవ ఎంఇఓలు జి వీరాంజనేయులు, కె రమేష్ పాల్గొన్నారు.

చీరాల : స్థానిక ఎంఆర్సి కేంద్రంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ స్థాయి క్విజ్ పోటీలు ఎంఈఓ టి రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల స్థాయి విజేతలు పోటీల్లో ఎన్ఆర్ అండ్ పిఎం హైస్కూల్ విద్యార్థి పి మోనిష్ జోయల్, పందిళ్ళపల్లి హైస్కూల్ విద్యార్థిని జె భాగ్యశ్రీ, ఈపురుపాలెం బాలికోన్నత పాఠశాల విద్యార్థిని జి అక్షయ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విశ్రాంత ఉపాధ్యాయులు బొడ్డు బాలచంద్రరావు, పాండు రంగారావు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. విజేతలైన ముగ్గురు విద్యార్థులకు ఈనెల 24న అమరావతిలో నమూనా అసెంబ్లీ నిర్వహణ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈనెల 26న జరగు నమూనా అసెంబ్లీలో చీరాల నియోజకవర్గం తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారని అన్నారు.

పంగులూరు : మండలానికి చెందిన విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించినట్లు ఎంఇఓ జి వీరాంజనేయులు తెలిపారు. అద్దంకి ఎంఇఓ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి పోటీల్లో బల్లికురవ, అద్దంకి, సంతమాగులూరు, కొరిసపాడు, పంగులూరు మండలాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. పంగులూరుకు చెందిన విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విజేతలైన విద్యార్థులను హెచ్ఎంలు పూసల రఘురామయ్య, ఇమ్మడిశెట్టి అనిత అభినందించారు.



విజేతలను అభినందిస్తున్న చీరాల ఎంఈఓ రమాదేవి



విద్యార్థులను అభినందిస్తున్న పంగులూరు ఎంఈఓ

ట్రాఫిక్ నిబంధనలతో ప్రమాదాల నివారణ



మైనర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ రాంబాబు

ప్రజాశక్తి - బాపట్ల

మైనర్లు వాహనాలు నడిపి సమస్యలు తెచ్చుకోవద్దని సీఐ రాంబాబు అన్నారు. పట్టణంలో వాహనాల తనిఖీల్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించి జరిమానా విధించారు. ప్రమాదాల బారిన పడి కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురి చేయొద్దని అన్నారు. తనిఖీల్లో మహిళా ఎస్ఐ చంద్రావతి పాల్గొన్నారు.

బాపట్ల : ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రహదారి ప్రమాదాలు నివారించవచ్చని చందోలు ఎస్ఐ శివ కుమార్ తెలిపారు. బాపట్ల - రేపల్లె జాతీయ రహదారిలో రెడ్డిపాలెం టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆటో, బస్సు, లారీ డ్రైవర్లకు, ద్విచక్ర వాహన దారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అనుకోని రీతిలో జరిగే రోడ్డు ప్రమాదాలతో ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయని అన్నారు. అతివేగం ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వంటి కారణాలతో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఆటోల్లో ప్రయాణికులను నిబంధనల ప్రకారం తరలించాలని అన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శివ



బీచ్ సందర్శించిన ఆర్డిఓ పి గ్లోరియ, అధికారులు

సూర్యలంకకు అనుమతి ప్రశ్నార్థకమే

ప్రజాశక్తి - బాపట్ల

కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈ నెల 5న సముద్ర స్నానాలు ఆచరించే పర్యటకులకు సూర్యలంక బీచ్‌కు ప్రవేశం ఉందా లేదా అనే అంశంపై స్పష్టత లేదు. అధికారులైతే కార్తీక పౌర్ణమి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. తాజాగా సోమవారం అధికారులతో కలిసి ఆర్డిఓ పి గ్లోరియా సూర్యలంక బీచ్ సందర్శించారు. సూర్యలంక బీచ్‌కు లక్షల మంది పర్యాటకుల ప్రవేశాన్ని నిలిపివేస్తూ అమలౌతున్న నిషేధాజ్ఞలు కొనసాగుతున్నాయి. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఈ ఏడు కార్తీక పౌర్ణమి సముద్ర స్నానాలకు సూర్యలంక బీచ్‌కు పర్యాటకుల అనుమతి ప్రశ్నార్థకంగానే ఉంది.

ప్రజా సమస్యలపై ఊసే లేని సమావేశం

ప్రజాశక్తి - యద్దనపూడి

స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సమావేశం హాలు నందు మండల సర్వ సభ్య సమావేశం ఎంపిపి పి రజని అధ్యక్షత సోమవారం వహించారు. ఎంపిడిఓ జావేద్ మాట్లాడుతూ మొంథా తుఫాన్ తరువాత గ్రామాల్లో వర్షపు నీళ్ళు నిలువ ఉన్న చోట బ్లీచింగ్ చల్లించి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కార్యదర్శులకు చూచించారు. సమావేశానికి ఆర్అండ్ బి, ఇరిగేష్, శాఖల అధికారులు గైరు హాజరు కావడంపై సభ్యులు ప్రశ్నిచారు. ఆర్ అండ్ బి అధికారులు గత సమావేశాలకు కూడా గైరు హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో అధికారులు నివేదికలు చదవడంతో సరిపోయింది. మొంథా తుఫాన్ వల్ల జలదిగ్బంధనంలో ఉన్న గ్రామాల్లోని ఎస్సి, ఎస్టి లోతట్టు ప్రాంతాల్లో, పొలాల్లో నీరు రావడంపై చర్చ లేదు. సమస్యలపై చర్చ లేనప్పుడు సమావేశం జరిపి ఉపయోగం లేదని అన్నారు. సభ్యుల ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ కృష్ణ, పర్చూరు సిడిపిఓ సుభద్ర, విధ్యుత్ ఎఇ సురేష్, వెలుగు ఎపిఎం వెంకట్రావు, హౌసింగ్ ఎఇ రమణ, ఎపిఓ రేణుక, ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుజాత, పంచాయతీ కార్యదర్శులు శ్రీను, జ్యోతి, ఎంపిటిసి ఇందిరా దేవి, సుజాత, యద్దనపూడి సర్పంచ్ రేణుకా బాలకోటేశ్వరరావు పాల్గొన్నారు.



సమావేశానికి అధ్యక్షులుగా ఎంపిపి పి రజిని

కాలువలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - చీరాల



కాలువలో మృత దేహం

మండలంలోని కొత్తపాలెం పంచాయతీలోని దండుబాట స్వర్ణ రోడ్డులో పంట కాలువలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మీసాల ఉమా (32) జీవనోపాధి కోసం కాలువల్లో కలువ పూలు కోసి మార్కెట్‌లో అమ్ముతూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం ఉదయం పూల కోసం వెళ్లి రాత్రి వరకు ఇంటికి తిరిగిరాకపోవడంతో కుటుంబ సభ్యులు పలు చోట్ల వెతికారు. సోమవారం ఉదయం కాలువ వద్ద ఉమా మృత దేహం కనిపించింది. ప్రమాద వశాత్తు కాలుజారి కాలువలో పడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. సంఘటనా స్థలంలో పూల కోసే సామాగ్రి కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒకటో పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పంచాయతీ స్థలం వదిలేసి..ప్రైవేటు స్థలంలో స్తంభాలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రజలు రవాణా కొనసాగించేందుకున్న పంచాయతీకి చెందిన రహదారి 'యు' ఆకారంలో ఉండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయంగా మారింది. మండలం లోని ఐలవరంలో దోనేపూడి వారి బజారులో మాచర్ల శోభన్ బాబు పంచాయతీ రహదారి యు ఆకారంలో దక్షిణం నుండి పడమర, పడమర నుండి తూర్పు వైపుకు ఏర్పాటై ఉంది. ఈ రహదారిలో ఆ బజారులోని గ్రామస్తుల రాకపోకలు కొనసాగించేందుకు ఇబ్బందికరంగా మారటం తో అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డులో గత 20 ఏళ్ల క్రితం మాచర్ల వారి బజారి నుండి ప్రధాన రహదారి లోకి సిసి రోడ్డు ఏర్పాటు చేసేందుకు ఆనాటి పాలకులు సిద్ధపడి 'యు' ఆకారం ఉన్న రోడ్డు వరకు ఏర్పాటు చేసి అనంతరం వదిలేశారు. యు ఆకారంలోని రహదారిని సరిచేసి నిలువుగా ఏర్పాటు చేస్తేనే రోడ్డు నిర్మిస్తామని ఆనాటి గుచ్చేదారులు వ్యాఖ్యానించటంతో రోడ్డు అంతటి తో ఆగిపోయింది. అక్కడి నుండి ప్రధాన రహదారికి రావడానికి వర్షాకాలం బురదలోనే తిరగాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. యు ఆకారంలోని రోడ్డు స్థానంలో గ్రామస్తులు మాచర్ల శోభన్ బాబు, వారి కుటుంబీకులకు చెందిన స్థలాన్ని సేకరించి నిలువుగా రోడ్డు ఏర్పాటు చేస్తే రాకపోకలకు అనుకూలం గా ఉంటుందని ఆ ప్రాంతవాసులు పంచాయతీ అధికా రులకు విన్నవించారు. దీంతో రోడ్డు నిలువుగా ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని శోభన్ బాబు, ఇతరుల నుండి సేకరించి యు ఆకారంలోని పంచాయతీ స్థలాన్ని వారికి అప్పగించి అవసరమైన రోడ్డు ఏర్పాటు చేయాలని



ప్రైవేటు స్థలంలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాల గుంటలు

గ్రామస్తులు కోరారు. ఆ మేరకు పంచాయతీ అధికారులు సొంత స్థలాలు కలిగిన వారితో కలిసి రోడ్డు ఏర్పాటుకు స్థలాన్ని ఇవ్వాలని కోరారు. గ్రామస్తులు, పంచాయతీ అధి కారులు విన్నవించిన మేరకు సొంత స్థలాన్ని రోడ్డుకు కేటా యించి పంచాయతీకి చెందిన యు ఆకారం కలిగిన స్థలా న్ని బదిలీ చేసుకునేందుకు అంగీకరించారు. అయితే ఆమే రకు పంచాయతీ నుండి తనకు అధికారికంగా యు ఆకారంలోని స్థలాన్ని అప్పగించి తమ స్థలంలో రోడ్డు నిర్మాణం చేసుకొనేందుకు అనుమతి ఇచ్చారు. దీంతో గ్రామస్తులు, సొంత స్థలం కలిగిన శోభన బాబు తదిత రులు జిల్లా పంచాయతీ అధికారుల ద్వారా స్థల బదిలీకి అనుమతి ఇవ్వాలని కోరడంతో ఆనాడు దానికి సంబం ధించిన స్థలాన్ని కొలతలు తీసి నిర్దేశించాలని, పంచాయతీ స్థలం ఎంత విస్తీర్ణం ఉందో తేల్చి రహదారికి అవసరమైన సొంత స్థలం ఎంత తీసుకోవాల్సి ఉందో నిర్ధారించాలని సర్వేయర్‌కు ఆదేశించారు. ఈ సర్వే ప్రకారం పంచాయతీకి చెందిన స్థలం, రోడ్డుకు అవసరమైన సొంత స్థలానికి వ్యత్యాసం ఉండటంతో ఆ వ్యత్యాసానికి తాను సొమ్ము లెక్కకట్టి పంచాయతీకి చెల్లిస్తానని శోభన్ బాబు వివరించారు. ఆయన కోరిక మేరకు ఆ ప్రాంతంలో స్థలానికి ఉన్న విలువ లెక్క కట్టి నివేదిక సమర్పించాలని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి లేఖ పంపారు. కానీ ఆ లేక ప్రకారం పంచాయతీకి చెందిన స్థలం ఎంత మిగులు ఉంటుందో దానికి తాను సొమ్ము చెల్లిస్తానని, దీనికి సంబంధించి విధి విధానాలు ఖరారు చేయాలని కోరారు. ఈ ఆదేశానుసారం స్థలానికి ఉన్న మార్కెట్ విలువ, స్థల స్వభావాన్ని ఉన్నతాధికారులకు వివరిస్తే వారి నుండి స్థలాన్ని బదిలీ చేసుకొని రహదారి నిర్మాణానికి అనుకూ లమైన రీతిలో అప్పగించేందుకు సొంత స్థల యజమా నులు సానుకూలంగా ఉన్నారు. అయినప్పటికీ క్షేత్రస్థాయి లో అధికారులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు.

ప్రైవేటు స్థలంలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు

పంచాయతీకి చెందిన యు ఆకారంలోని రోడ్డు స్థలాన్ని వదిలేసి పంచాయతీ అధికారులు తమకు చెందిన సొంత స్థలంలో తమ అనుమతి లేకుండానే విద్యుత్ స్తంభాలు, తాగునీటి పైపులైను ఎందుకు ఏర్పాటు చేశారని స్థల యజమానులు ప్రశ్నిస్తున్నారు. స్థలానికి బదులు స్థలాన్ని ఇచ్చేందుకు ఈ ప్రాంత గ్రామస్తులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ముందుకు వచ్చినప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి ఈ బజారులోని యు ఆకార స్థలాన్ని సమీప గ్రామస్తులకు బదిలీ చేసి తమకు నిలువుగా రహదారి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

అక్రమ కేసులకు భయపడేది లేదు

ప్రజాశక్తి - వేమూరు



వరికూటి అశోక్ బాబు

కాశీ బుగ్గ ఆలయంలో జరిగిన తొక్కిసలాట కేసును డైవర్షన్ చేయడానికే జోగి రమేష్ అక్రమ అరెస్టుకు ప్రభుత్వ పాల్పడుతుం దని వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఉద్దేశపూర్వ కంగానే అక్రమ అరెస్టు చేయిం చిందని అన్నారు. వసంత కృష్ణ ప్రసాద్ గౌడ కుల వృత్తిని అవహేళన చేస్తూ మాట్లాడటం బాధాకరమని అన్నారు. చంద్రబాబుకు మొదటి నుంచి చేతివృత్తుల వారు అంటే చిన్నచూపేనని అన్నారు. గతంలో నాయి బ్రాహ్మణులు సమస్యపై వెళితే తోకల కత్తిరిస్తానని కన్నెర్ర చేశాడని గుర్తు చేశారు. చేపలు పట్టి జీవనం సాగించే మత్స్యకారులను తాట తీస్తానని, దళితుల్లో ఎవరైనా పుట్టాలని అనుకుం టారాని హేళనచేస్తూ మాట్లాడటం చంద్రబాబుకి, కూటమి నాయకులకు అలవాటేనని అన్నారు. అక్రమ కేసులకు భయపడే రోజులు పోయాయని అన్నారు.

స్తంభించిన పోస్టల్ సేవలు

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక పోస్టు ఆఫీసులో వారం రోజులుగా ఇంటర్నెట్ లేక తపాల సేవలు నిలిచిపోయాయి. దీంతో ఖాతాదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివిధ రకాల అవసరాల కోసం దాచుకున్న నగదు తీసుకోవడానికి ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారు. బిఎస్‌ఎన్‌ఎల్ అధికారులు ఇంటర్నెట్ మరమ్మతులు చేయాలని పోస్టల్ అధికారి చంద్రశేఖర్ ఫిర్యాదు చేసిన పట్టించుకున్న దాఖలాలు లేవని చెబుతున్నారు. సేవింగ్ బ్యాంక్, రికవరీ, డిపాజిట్స్, టైం డిపాజిట్, సీనియర్ సిటిజన్ సేవింగ్ స్కీం, పోస్టల్ బీమా వంటి సేవలు స్తంభించాయి. వెంటనే ఇంటర్నెట్ పున రుద్ధించాలని అధికారులు, ఖాతాదారులు కోరుతున్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం శృంగేరి పీఠాధిపతులైన శ్రీశ్రీ జగద్గురు విధిశేఖర భారతి స్వామిని హైదరాబాదు సైనికపురి సందుగల శృంగేరి మఠం నందు కలిసి ఆశీస్సులు తీసుకొన్నట్లు సహాయ కమిషనర్, ఇఒ మదమంచి తిమ్మానాయుడు తెలిపారు. కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావు, వంగల హరిశంకర అవధాని, కోట లక్ష్మీనారాయణ, వేలమూరి శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

వరి రైతులను ముంచిన వరద

ప్రజాశక్తి - కారంచేడు

ధాన్యాగారంగా పేరు పొందిన కారంచేడు ప్రాంతంలోని వరి రైతులు పంట పొలాలు వరద నీటిపాలయ్యాయి. తుపాను ఫలితంగా మండలంలో 15 వేలకు పైగా ఎకరాల్లో వరినార్లు పోశారు. గతేడాది కంటే ఈ ఏడాది అధికంగా వరి రైతులు మొగ్గు చూపారు. పొగాకు పంట ఈ ఏడాది ప్రభుత్వం నిషేధించడంతో ప్రత్యామ్నాయంగా వరి పంటవైపు రైతులు చూశారు. గతేడాది కంటే ఈ ఏడాది వరి పండించే రైతులు పెరిగారు. గత నెల రోజుల నుంచి వరి నాట్లు వేసి నీటి కోసం ఎదురు చూడకుండా కాలువల్లో ఉన్న నీటిని పొదుపుగా వాడుకుంటున్న రైతులకు తుపాను నిండా ముంచింది. స్థానికంగా పడిన వర్షాలకు తోడు ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన వరద నీరు విపరీతంగా పొలాలు ముంచింది. దీంతో మండలంలోని కుంకలమర్రు, కారంచేడు, స్వర్ణ, రంగప్ప నాయుడు వారి పాలెం ప్రాంతాల్లో 15 వేలకు ఎకరాలకుపైగా వరి పంట వరద పాలైంది. ఒక్కొక్క రైతు ఎకరాకు రూ.25వేలకుపైగా ఖర్చుపెట్టి నాట్లు, పురుగు మందులు, ఎరువులు, యూరియా వేసిన రైతులు తీవ్ర



నీటిలో ఉరకలెత్తి ఎండిపోయిన వరి పైరు

ఆందోళనకు గురయ్యారు. పర్చూరు వాగుకు ఎగువ నుంచి వరద రావడంతో వాగు పక్కన ఉన్న మొండి వాగు, కారంచేడులోని కొమ్మమూరు కాల్వ, కప్పల వాగు కట్టలు తెగి విపరీతమైన వరద నీరు రావడంతో పంట పొలాలపై పడింది. దీంతో పొలాలు మునిగిపోయి వరి నార్లు కుళ్లిపోయాయి. స్థానికంగా ఉన్న రైతులు మాత్రం ఒక కారంచేడులో 20 వేల ఎకరాలపైగా వరద పాలైనట్లు రైతులు చెబుతున్నారు. కారంచేడు ప్రాంతంలోనే రూ.40 కోట్లకు పైగా రైతులు నష్టపోయి ఉంటారని తెలిసింది. సరైన నీటిపారుదల సౌకర్యం లేకనే తమ పొలాలు వరద నీటిపాలయ్యాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కార్తీక పౌర్ణమికి భద్రతా ఏర్పాట్లు పరిశీలన



ఏర్పాట్లు పరిశీలిస్తున్న సిఐ సుబ్బరాజు

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని మణికేశ్వరం శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 5న కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయం వద్ద బందోబస్తు ఏర్పాట్లను సిఐ ఎ సుబ్బరాజు పరిశీలించారు. ఆలయ పరిసరాలు, క్యూలైన్లు, ప్రసాద వితరణ, పార్కింగ్, స్నాన ఘట్టాల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ సహాయక చర్యల్లో ఉత్తమ విధులు నిర్వహించి సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అవార్డు అందుకున్న నేపథ్యంలో దుశ్శాలువాతో సన్మానించారు. టిడిపి నేతలు షేక్ కరిముల్లా, అంజయ్య, ఆదినారాయణ, బలరామిరెడ్డి, ఈఓ వాసు ఉన్నారు.

నిజాంపట్నం : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో హార్బర్, దిండి పరిశావారిపాలెం సముద్ర తీరంలో ఈనెల 5న జరిగే కార్తీక పౌర్ణమి స్నానాల ఏర్పాట్లపై అధికారులతో జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య, అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామ కృష్ణ సమీక్షా సమావేశం నిర్వహించారు. తీరంలో పారి శుద్ధ్య పనులు, తాగునీరు వంటి సదుపాయాలు కల్పిం చాలని సూచించారు. గజ ఈత గాళ్లను నియమించి లోతు ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎంపిడిఒ ఎస్ నాగలక్ష్మి, ఎస్ఐ కె తిరుపతి రావు, మోపిదేవి శ్రీనివాసరావు, ఏడీ సైదా నాయక్, డిప్యూటీ ఎంపిడిఒ కుమారస్వామి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నిజాంపట్నం జెడ్‌పిటిసి సుబ్బయ్య



వరి పైరు పరిశీలిస్తున్న కరణం వెంకటేష్

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి - చీరాల

మొంథా తుఫాన్ కారణంగా మండలంలో పంట పొలాలు నీటమునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని, రైతులను వెంటనే ఆదుకోవాలని వైసిపి ఇంచార్జి కరణం వెంకటేష్ కోరారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఆయన పంట పొలాలు పరిశీలించారు. తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. వ్యవసాయ అధికారులు నిష్పక్షపాతంగా నష్టపోయిన పంటల వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదించాలని సూచించారు.



కోటి సంతకాలు సేకరిస్తున్న వైసిపి నాయకులు

ప్రైవేటీకరణను విరమించుకోవాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు

వైద్య కళాశాలలు పిపిపి విధానంలో ప్రైవేట్ పరం చేస్తే పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్యం అందక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వైసిపి ఇన్‌ఛార్జ్ మధుసూదనరెడ్డి అన్నారు. మండలంలోని ఇడుపులపాడులో కోటి సంతకాల సేకరణ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వంలో మెడికల్ కాలేజీలు ప్రభుత్వపరంగా ఏర్పాటు చేయటానికి కృషి చేసినట్లు తెలిపారు. అందుకు భిన్నంగా కూటమి ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు లబ్ది చేకూరే విధంగా వ్యవహరిస్తుందని అన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు చిన్ని పూర్ణచంద్రరావు, బండారు ప్రభాకరరావు, నూతలపాటి బలరాం, సర్పంచి సుమతి జకరయ్య, పులకండ రామకృష్ణారెడ్డి, బ్రహ్మారెడ్డి, అంబటి చరణ్, అంబటి శ్రీను, అంబటి చరణ్, శివకృష్ణ, ఇజ్రాయిల్, దయాకర్, కోటయ్య పాల్గొన్నారు.

బీచ్‌లో కార్తీక స్నానాలు నిషేధం

ప్రజాశక్తి - చీరాల

కలెక్టరు ఆదేశాల మేరకు ఆర్‌డిఒ చంద్ర శేఖర్ నాయుడు డీఎస్పీ మొయిన్‌తో కలసి సముద్ర తీర ప్రాంతాన్ని సోమవారం పరిశీలించారు. మొంథా తుఫాన్ ప్రభావంతో తీరప్రాంతం అంచున అనేక గుంటలు ఏర్పడినట్లు అధికా రులు గుర్తించారు. గజ ఈతగాళ్ల సహాయంతో చేసిన పరిశీ లనలో ప్రస్తుతం సముద్ర పరిస్థితులు స్నానాలకు అనుకూ లంగా లేవని తెలిపారు. దీనితో మంగళ, బుధవారాలు కార్తీక పౌర్ణమికి చీరాల, వేటపాలెం సముద్ర తీర ప్రాంతాలకు ప్రజలు, భక్తులు, సందర్శకులెవరూ స్నానాలకు వెళ్లరాదని సూచించారు. దీంతో ఈ నెల 5వరకు సముద్ర స్నానాలకు అనుమతి లేదని, పోలీసు గస్తీ కొనసాగుతుందని తెలిపారు. సాధారణ పరిస్థితులు ఏర్పడిన తర్వాత మాత్రమే అనుమతులు ఇస్తామని తెలిపారు.

బాపట్ల : కార్తీక పౌర్ణమి సందర్భంగా సముద్ర స్నానాలకు పర్యాటకులను సూర్యలంక బీచ్‌కి అనుమతి లేదని ఆర్డీఒ పి గ్లోరియా తెలిపారు. మత్స్య, గజ ఈతగాళ్ళ సూచనల మేరకు సముద్రం అలలతో గుంతలు ఏర్పడిన కారణంగా ఈనెల 4, 5 తేదీల్లో సముద్ర స్నానాలకు పర్యాటకులకు అనుమతి లేదన్నారు. అధికారులు ప్రకటించే వరకు బీచ్‌కు పర్యాటకులు, భక్తులు రావద్దని సూచించారు.

రెండు కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - బాపట్ల

గంజాయి అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్‌బి2 ఇన్స్‌పెక్టర్ ఎం రాంబాబు హెచ్చరించారు. పూరీ, తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైల్లో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. తనిఖీల్లో రెండు కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చీరాల - బాపట్ల రైల్వే స్టేషన్ల మధ్య తనిఖీలు చేసినట్లు తెలిపారు.

సిపిఎం నేతపై దాడికి పాల్పడిన

ఎస్ఐ, కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన పనిచేసే సీపీఎం నాయకునిపై అనుచితంగా ప్రవర్తించి.. దాడికి పాల్పడిన సిఎస్.పురం ఎస్ఐ, కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకువాలని సిపిఎం నాయకులు ఎస్‌పి వి.హర్షవర్ధన్‌రాజుకు విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు సోమవారం నాడు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు, కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్‌తో కూడిన బృందం ప్రజావిజ్ఞప్తుల వేదికలో వినతి పత్రం అందజేశారు. గత ఆగస్టు 30న గణేష్ నిమజ్జనం పర్మిషన్ కోసం గుంతచెన్నంపల్లి గ్రామస్తులను కానిస్టేబుల్ చంద్రనాయక్ డబ్బు అడిగిన విషయం తెలుసుకునేందుకు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఊసా వెంకటేశ్వర్లు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారని, వెంకటేశ్వర్లు పట్ల ఎస్ఐ ఫోన్‌లో అనుచిత వ్యాఖ్యలు చేశారని, బెదిరింపులకు పాల్పడ్డారని విమర్శించారు. సెప్టెంబర్ 7న

ఎస్పీకి ఆ పార్టీ నేతల విజ్ఞప్తి..

మరో రైతు సమస్యపై పోలీస్ స్టేషన్‌కి వెళ్లిన వెంకటేశ్వర్లును ఎస్.ఐ. గుర్తించి.. 'నువ్వేనా ఎక్స్‌ట్రాలు పడింది..' అంటూ దూషించి.. చొక్కా కాలర్ పట్టుకొని దాడి చేశారని హనీఫ్ తెలిపారు. ఈ ఘటనపై వెంకటేశ్వర్లు ఇప్పటికే ఫిర్యాదు చేసినా, పామూరు సి.ఐ. విచారణ చేస్తామని చెప్పి కాలయాపన చేస్తున్నట్లు ఎస్‌పి దృష్టికి తెచ్చారు. ఈ విషయంలో ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రజాసమస్యలపై ప్రజలపక్షాన నిస్వార్థంగా పనిచేస్తున్న తమ కార్యకర్తపై అనుచితంగా ప్రవర్తించి దాడికి పాల్పడిన సి ఎస్ పురం ఎస్.ఐ, కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకొని, వెంకటేశ్వర్లుకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఎస్‌పిని కలసిన వారిలో ఊసా వెంకటేశ్వర్లు ఉన్నారు.



తనిఖీ చేస్తున్న ఎంవిఐ రవికుమార్

ట్రావెల్స్ బస్సు సీజ్

ప్రజాశక్తి-పామూరు

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లో సోమవారం నాడు రవాణా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఎల్‌విటి కంపెనీ బస్సు నిబంధనలకు వ్యతిరేకంగా తిరుగుతుండటాన్ని గుర్తించారు. పాండిచ్చేరి రిజిస్ట్రేషన్ ఉన్న ఎల్‌విటి కంపెనీ బస్సులో అత్యవసర ద్వారం ముందు బెర్త్ ఉండటంతో ఎంవిఐ రవికుమార్ దాన్ని సీజ్ చేసి.. పామూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు.

జోగి రమేష్ అరెస్టు అత్యంత హేయం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

అక్రమ మద్యం కేసులో మాజీమంత్రి జోగి రమేష్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు వైసీపీ నాయకులు ప్రకటించారు. సోమవారం సాయంత్రం ఆ పార్టీ కార్యాలయంలో నగర వైసీపీ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. గౌడ సంఘ జిల్లా అధ్యక్షులు తాతా నర్సింహగౌడ్ అక్రమ మద్యం వ్యవహారం వెలికి తీసిన తమ నేతపై తప్పుడు కేసులు బనాయించి అసలు దోషులు గా ఉన్న జయచంద్రారెడ్డి, జనార్దనరావులపై ఎటువంటి చర్యలు చేపట్టడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని ఆరోపించారు. కార్యక్రమంలో నగర వైసీపీ అధ్యక్షుడు కటారి శంకర్, ల్లా బీసీ సెల్ అధ్యక్షుడు బొట్ల సుబ్బారావు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు నగరకంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

సిఐటియు జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ



మహాసభల కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

కార్మికవర్గ హక్కుల పరిరక్షణకు నిరంతరం పోరాటం చేస్తున్న సిఐటియు ప్రకాశం జిల్లా 13వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం విజ్ఞప్తి చేసింది. నవంబర్ 8, 9 తేదీలలో దర్శిలో జరిగే మహాసభల కరపత్రాన్ని సోమవారం జిల్లా కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్, మాట్లాడుతూ నవంబర్ 8న ప్రారంభ సభకు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు, రాష్ట్ర కార్యదర్శులు కారుసాల సుబ్బరావమ్మ, కె ఉమామహేశ్వరరావు ప్రధాన వక్తలుగా పాల్గొంటారని తెలిపారు. ఈ మహాసభలు రాబోయే ఉద్యమ దిశానిర్దేశం చేసే వేదికగా నిలుస్తాయని సిఐటియు జిల్లా కమిటీ పేర్కొంది. కార్మికులు, ఉద్యోగులు, స్కీమ్ వర్కర్లు, ప్రజలు విరివిగా పాల్గొని దర్శి మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు,నాయకులు టి మహేష్, వై రవి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాల బాటలో

యువత పయనించాలి: డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ



జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

పట్టణంలోని భగత్‌సింగ్ కాలనీలో సోమవారం డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ ఉచిత ట్యూషన్ సెంటర్ వద్ద డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని కె. వంశీధర్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.ఎఫ్. బాబు, పి. వెంకట్రావు, పి. రామకష్ణ, జి. శ్రీను, సురేష్, రాము, అలాగే సిటియు నాయకులు జి శ్రీనివాసులు, బి.భవన్నారాయణ పాల్గొన్నారు.

నాసిరకం వరి విత్తనాలతో

నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య

ప్రజాశక్తి-బాపట్ల



జేసీకి సమస్య వివరిస్తున్న సిపిఎం నాయకులు

నాసిరకం వరి విత్తనాలను రైతులకు సరఫరా చేసిన ఎన్నార్రై అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీపై చర్యలు తీసుకొని రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నకిలీ విత్తనాలు రైతులకు విక్రయించిన ఎన్నార్రై అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీపై చర్యలు తీసుకోవడంతో పాటు నష్టపోయిన రైతుకు ఎకరానికి రూ.5 వేల పరిహారం చెల్లించాలని సంయుక్త కలెక్టర్ భావనకు ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వేములపల్లి వెంకటరామయ్యతో కలిసి అర్జీ అందజేశారు. కొల్లూరు మండలం, అనంతవరం గ్రామంలో నాసిరకం విత్తనాలతో సుమారు 1000 ఎకరాల్లో నష్టపోయిన రైతులు, కౌలు రైతుల సమస్యపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పాడైన వరి పంట కంకులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు వేములపల్లి వెంకటరామయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ , జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి నాసిరకం విత్తనాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సంఘం జిల్లా కార్యదర్శి టి. కృష్ణమోహన్, జిల్లా నాయకులు బి. సుబ్బారావు, రైతులు ధూళిపాళ్ళ రవి, జాలాది ధనుంజయ్ రావు, నాగళ్ళ కష్ణ రావు, సతీష్, రత్నబాబు, అశ్విని సుధాకర్ పాల్గొన్నారు

కౌలు రైతుల పేరుతోనే పరిహారం ఇవ్వాలి

కౌలు రైతుల సంఘం డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ



జేసీకి సమస్యను వివరిస్తున్న నేతలు

మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన కౌలు రైతులను ఆదుకోవాలని కౌలు రైతుల పేర్లతోనే సాయం అందించాలని ఆ సంఘం విజ్ఞప్తి చేసింది. ఆ మేరకు సోమవారం నాడు జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం అందజేసిన కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల సుమారు 40 వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయన్నారు. వీటిలో సుమారు 25 వేల ఎకరాల్లో పత్తి, సజ్జ, మిర్చి పంటలు పూర్తిగా నష్టపోయాయని కౌలు రైతుల సంఘం తెలిపింది. ఈ నష్టాలు ఎదుర్కొన్న రైతుల్లో ఎక్కువ మంది కౌలు రైతులే కావడంతో, ప్రభుత్వం నష్టపరిహారం నమోదు కౌలు రైతుల పేర్లతోనే చేయాలని సంఘం కోరింది. కార్యక్రమంలో సంఘం నాయకులు చంద్రయ్య, లాభాను, మోజస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పెన్షనర్ల హక్కులు కాపాడాలి

జిల్లా ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రభుత్వ పెన్షనర్ల హక్కులు కాపాడాలని జిల్లా ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. సోమవారం నాడు సంఘ సర్వ సభ్య సమావేశంలో సంఘ జిల్లా అధ్యక్షులు బండి అంకిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె సుబ్బారావు మాట్లాడారు. కిమ్స్‌కు చెందిన ప్రముఖ ఆర్థోనిపుణులు డాక్టర్ మహేష్ కుమార్ వెన్నెముక, ఇతర స్పైన్ సమస్యలపై అవగాహన కల్పించారు. సమావేశంలో కోశాధికారి నాగరాజు, బండి హనుమంతరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలపై

గళమెత్తిన కార్పొరేటర్లు

- అనేక అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం
- స్వల్ప వాగ్వాదం మినహా సాఫీగా సాగిన సమావేశం



కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్లు



మాట్లాడుతున్న మేయర్ సుజాత

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

చాలా కాలం తర్వాత ఒంగోలు నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశం సాఫీగా జరిగి సమస్యలపై చర్చించింది. ఒంగోలు నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశం సోమవారం నాడు మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన జరిగింది. స్వల్ప వాగ్వాదం మినహా సమావేశం సాఫీగా జరిగింది. మూడు గంటల పాటు సుదీర్ఘంగా జరిగిన కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లు తమ డివిజన్ పరిధిలోని సమస్యల గురించి గళం వినిపించారు. అదేవిధంగా పలు అభివద్ధి పనులకు తీసుకోవాల్సిన చర్యల గురించి సూచనలు చేశారు. సిమెంట్ రోడ్లు డ్రైనేజీ కాలువల నిర్మాణానికి సంబంధించిన టెండర్లకు కౌన్సిల్ సమావేశం ఆమోదం తెలిపింది.

తుఫాను సహాయ చర్యల్లో సమన్వయమేదీ.?

ఇటీవల రాష్ట్రాన్ని వణికించిన మొంథా తుఫాను సహాయక చర్యలలో ఒంగోలు నగరంలో కార్పొరేటర్ లను పట్టించుకోకుండా సహాయక చర్యలు చేయడం పట్ల జనసేన కార్పొరేటర్ మలగా రమేష్ అధికారులను ప్రశ్నించారు. మూడు రోజుల ముందే తుఫాను సమాచారం ఉన్నప్పటికీ కనీసం ఆన్లైన్లోనైనా సమావేశం నిర్వహించి అధికారులు, కార్పొరేటర్లను సమన్వయం చేసుకోకపోవడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. ఆయన వాదనకు చాలామంది అధికార ప్రతిపక్ష కార్పొరేటర్లు మద్దతు పలికారు.

పాత బిల్లులు చెల్లించకుండా ఎలా.?

ఒంగోలు నగరంలో అభివద్ధి పనులకు కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులు సుమారు రూ.40 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఇవి చెల్లించకుండా మళ్లీ కొత్తగా టెండర్లు పిలిస్తే కాంట్రాక్టర్లు ధైర్యంగా పనులు చేయడానికి ఎలా ముందుకు వస్తారని కార్పొరేటర్లు వెలనాటి మాధవరావు, ఈదర సురేష్ ప్రశ్నించారు.

నష్టపోయేవారికి న్యాయం చేయాలి

ట్రంక్ రోడ్డును గతంలో 100 అడుగులు అని, ప్రస్తుతం 80 అడుగులకు విస్తరించడానికి నిర్ణయించి పనులు ప్రారంభిస్తున్నారని, అనేకమంది వ్యాపారులు ఈ పాటికి కోర్టుకు వెళ్ళారన్నారు. వారందరికీ న్యాయం చేసే విధంగా చూడాలని వైసీపీ కార్పొరేట్ కార్పొరేటర్ ఇమ్రాన్ ఖాన్ కోరారు.

ఆక్రమణదారులను ఏం చేయలేకపోయాం..

ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రామ్ నగర్ గ్రీన్ బెల్ట్ ప్రాజెక్టుకి ఆటంకంగా ఉన్న 15 మంది ఆక్రమణదారులను అనేక సంవత్సరాల నుండి ఏమీ చేయలేకపోవడం బాధాకరంగా ఉందని కార్పొరేటర్ చింతపల్లి గోపీచంద్ అన్నారు. మున్సిపల్ శాఖ లాయర్లు అమ్ముడు పోవడం కారణంగానే ఈ సమస్యను అధిగమించలేకపోతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై మేయర్ అధికారులు గట్టిగా చర్యలు తీసుకోవాలని కోరారు.

నల్లవాగు పూర్తిస్థాయి అభివద్ధికి ప్రణాళిక

నగరంలో మురుగునీటిని బయటికి పంపించేందుకు ప్రధానమైన కాలువలైన పోతురాజు కాలువ, నల్ల వాగులను అభివద్ధి చేసి నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా ఉండే విధంగా చేయడానికి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ప్రణాళిక తయారుచేసి, రాష్ట్ర ముఖ్యమంత్రి మున్సిపల్ శాఖ మంత్రితో ఆమోదం కోసం చర్చిస్తున్నారని, దీనివల్ల రాబోయే కాలంలో ఒంగోలు నగరానికి ముంపు సమస్య నుండి విముక్తి లభిస్తుందని తెలుగు దేశం కార్పోరేటర్ దాచర్ల రమణయ్య సమావేశంలో తెలియజేశారు.

కేవలం నాలుగున్నర నెలలే..

నగరపాలక సంస్థ పాలకవర్గానికి మరో నాలుగున్నర నెలల కాలం మాత్రమే మిగిలి ఉందని డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ అన్నారు. ఈ కొద్ది కాలంలో ప్రజలకు, నగర అభివద్ధికి వీలైనంత మేలు చేసే విధంగా పనిచేద్దామని విజ్ఞప్తి చేశారు.

సమావేశంలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఇంజనీర్ యేసయ్య, ఏసీపీ సుధాకర్, శానిటరీ సూపర్వైజర్ పిచ్చయ్య సమాధానాలు ఇచ్చారు. సమావేశంలో ఇతర కార్పోరేటర్లు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.